# బడ్జెట్ సమావేశాలా..!? కాంగ్రెస్ మేనిఫెస్టో మీటింగ్‌లా..!?

- అమలు కానీ హామీలను ఎంతో అందంగా వివరించిన గవర్నర్
- ఏడాదిలో 55వేల ఉద్యోగాలు, దావోస్ పర్యటనలో పెట్టుబడులు అంతా బోగస్
- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో మభ్యపెడుతున్నారు
- గవర్నర్ హెూదాను దిగజార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
- గత 15 నెలల పాలనలో కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యం
- కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

4లో



సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి...
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 13, మార్చి 2025 8 పేజీలు





# ఈ కార్యదర్శి మాకొద్దు బాబోయ్

పనిచేయని పంచాయతీ కార్యదర్శి

పడకేసిన పారిశుధ్యం

ఆరునెలలుగా వెలగని వీధిదీపాలు

కార్యదర్శి తీరుపై నిరసనల వెల్లువ

చర్ల, సూర్య (మేజర్ న్యూస్) : ప్రజాసమస్యలను పరిష్కరించకుండా, జనాల పాట్లేవో వారే పడతారులే అనే నిర్లక్ష్యపు ధోరణితో విధుల పట్ల అలసత్వం వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి పై మండిపడుతున్నారు. ఈ సారు మాకొద్దు పనిచేసే కార్యదర్శిని మా పంచాయతీకి పంపించండి సారూ అంటూ ఆ పంచాయతీ పరిధిలోని తొమ్మిది గ్రామాల ప్రజలు కోరుతున్నారంటే ఆ సారు నిర్లక్ష్యం పట్ల ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉన్నదనేది అర్థమవుతుంది. చర్ల మండల పరిధిలోని మారుమూలన ఉన్న తిప్పాపురం గ్రామ పంచాయతీలో సర్పంచుల పాలన ముగిసినప్పటినుండి ప్రజలకు కష్టాలు మొదలయ్యాయి. పెత్తనం మొత్తం కార్యదర్శి చేతులోకి రావడంతో ఆయన ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతోంది. ఆ సారు దృష్టికి ఏ సమస్య తీసుకువచ్చిన ఈ చెవిన విని ఆ చెవిన వదిలేస్తారని పంచాయతీ పరిధిలోని తొమ్మిది గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. తిప్పాపురం గ్రామంలో గత ఆరు నెలలుగా వీధిలైట్లు వెలగడం లేదని రాత్రి పూట చీకట్లో బయటికి రావాలంటే భయమేస్తుందని గ్రామస్తులు తెలిపారు. 2వ పేజీలో...



# ఉపాధి హామీ లక్ష్యాలను పూర్తి చేయాలి

- మార్చి 15లోగా వంద శాతం ఆస్తి పన్ను వసూలు చెయ్యాలి
- ప్రతి రైతు వ్యవసాయ భూమిలో ఫారం పాండ్ ఖచ్చితంగా ఏర్పాటు చేయాలి
- జిల్లా వ్యాప్తంగా ఇంకుడు గుంతల తవ్వకాలు చేపట్టాలి
- ఇందిరమ్మ ఇండ్ల ఎల్ -1 జాబితాను పూర్తి చేయాలి
- అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఉపాధి హామీ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అధికారి విద్యాచందన తో కలిసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు క్లస్టర్ వారిగా పని దినాలు చేపడుతున్న పనులు, ఆస్తి పన్ను వసూలు పురోగతి, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ఎల్ ఆర్ ఎస్ పెండింగ్ దరఖాస్తులు తదితర అంశాలపై జిల్లాలోని తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. 2వ పేజీలో...




# ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

- ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ లో మురుగు నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం, మార్చి 12 : ప్రణాళిక ప్రకారం క్రమ పద్ధతిలో ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. బుధవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ నందు అమృత్ 2.0 పథకంలో భాగంగా 249 కోట్ల 52 లక్షలతో మురుగు నీటి పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు సంబంధించిన వివరాలను పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్ వివరించారు. 2వ పేజీలో...



- పదవ తరగతి ఫలితాలు భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు
- పదవ తరగతి పరీక్షలకు సులువైన పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కలిపించిన జిల్లా కలెక్టర్

# విద్యార్థులు ఒత్తిడిని తట్టుకుంటూ పరీక్షల భయాన్ని జయించాలి

ఖమ్మం, మార్చి-12 : పదో తరగతి పరీక్ష ఫలితాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు అని, ఉన్నత విద్య లక్ష్య సాధనకు దిక్సూచిగా నిలుస్తాయాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. స్థానిక పాండురంగాపురంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, స్కూల్ పరిసరాలను పరిశీలించారు. కొనసాగుతున్న పదవ తరగతి గదులను సందర్శించారు. కలెక్టర్ టీచర్ గా పలు అంశాలపై విద్యార్థులకు విద్యాబోధన చేశారు. జువాలజీ పాఠ్యాంశాలపై విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. 2వ పేజీలో...

## ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు

మొదటి పేజీ తరువాయి





ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ..వరద వచ్చినప్పుడు చూసుకుందాం అని ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేసిన ఫలితంగా మున్నేరు వరదలు వచ్చాయని తెలిపారు. గత 100 సంవత్సరాల చరిత్ర చూసినా మున్నేరు నది అంత భారీ వరదలు రాలేదని అన్నారు. వరదల సమయంలో ప్రాణ నష్టం కల్గకుండా ప్రజలను కాపాడారని, వరదల తర్వాత ప్రతి ఇంటిని శుభ్రం చేసే వరకు సహాయ, సహకారాలు అందించారని తెలిపారు. గతంలో వచ్చిన పరిస్థితి మరోసారి ఖమ్మం నగరానికి రాకూడదని, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు కష్టాలు ఉన్నా డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. కలెక్టర్ చెప్పిన విధంగా దేశంలో అత్యధికంగా పట్టణీకరణ జరుగుతుందని అన్నారు. ప్రజల కోరిక మేరకు ప్రశాంతమైన ఖమ్మం నగరం తయారు చేస్తున్నామని, శాంతి భద్రతలు పకడ్బందీగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో ఎక్కడైనా ఆక్రమణలు ఉంటే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ న్యాయబద్ధమైన పద్ధతులలో తొలగించాలని మంత్రి మునిసిపల్ అధికారులను ఆదేశించారు. ఆక్రమణలలో ఎక్కడైనా పేదలు ఉంటే వారికి అవసరమైన ఇండ్ల స్థలం, ఇండ్లు, జీవనోపాధికి ప్రభుత్వ పథకాల క్రింద కలెక్టర్ ద్వారా సహాయం అందించాలని అన్నారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేయాలని, వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ ఇప్పటి నుండైనా ప్లాన్ ప్రకారం అభివృద్ధి జరగాలని అన్నారు. డ్రైనేజీ పనులను చివరి నుండి ప్రారంభించాలని, 9.5 కిలోమీటర్ల మేర డ్రైనేజీ పనులు చేపట్టామని, ప్రతి కిలో మీటర్ కు రెండు, మూడు యంత్రాలు పెట్టి పనులు కొనసాగించాలని మంత్రి ఆదేశించారు. రాజీవ్ లింకు కెనాల్ ను 18 యంత్రాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామని, అదే స్ఫూర్తితో ఇక్కడ పని చేయాలని, 3 నెలల వ్యవధిలో వర్షాకాలం వచ్చే లోపు 9.5 కిలో మీటర్ల డ్రైనేజీ పనులు పూర్తి కావాలని అన్నారు. ఆక్రమణలను తప్పనిసరిగా తొలగిస్తామని, అవసరమైతే పోలీసుల సహకారం తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలో ఉన్న అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ప్రజలను సిద్ధం చేయాలని అన్నారు. రోడ్ల పైకి వేస్తున్న ర్యాంపులను కూడా పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. రైల్వే స్టేషన్, పొట్టి శ్రీరాములు రోడ్డు వెడల్పు చేయాలని ప్రజలు కోరుతున్నారని, ఆర్డీఓ కార్యాలయ రోడ్డు డివైడర్ తొలగిస్తేనే సంతోషించారని అన్నారు. ప్రజల అవసరాల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఖమ్మం నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మంత్రి తుమ్మలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న వసతులను ఉపయోగిస్తూ ఖమ్మం నగరంలో త్రాగునీరు వస్తుందా, పారిశుద్ధ్య పనులు రెగ్యులర్ గా జరుగుతున్నాయా, ప్రజల కష్టాలను తీర్చేందుకు అధికారులు ఫీల్డ్ లెవల్లో ఉన్నారా లేదా అని మంత్రి నిరంతరం సమీక్షిస్తూనే ఉంటారని కలెక్టర్ తెలిపారు. దూర దృష్టితో పనిచేస్తేనే ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు పేరు వస్తుందని అన్నారు. వరదల సమయంలో ప్రజలను కాపాడేందుకు పగలు, రాత్రి కష్టం చేశామని, రెండు రోజులలో నష్ట పరిహారం కూడా అందించామని అన్నారు. రాబోయే రోజులలో వరదలు వచ్చినప్పుడు నష్టాన్ని, వరద ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఢిల్లీ, ముంబై వంటి పెద్ద పట్టణాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఉందని, ఖమ్మం లాంటి చిన్న నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వచ్చిందంటే మంత్రి కృషి ఎంతో ఉందని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వల్ల ప్రజల ఆరోగ్య పరిస్థితులు మెరుగవుతాయని, ఆసుపత్రి బిల్లులు తగ్గుతాయని అన్నారు.ప్రజలకు అసౌకర్యం కలగకుండా వేగవంతంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని, కొంతకాలం మనకు కష్టం ఉన్నా భవిష్యత్తు తరాలు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తో బాగు పడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా ఉన్న విధంగా భవిష్యత్తులో ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ద్వారా దేశంలోనే పెద్ద నగరాలతో మన ఖమ్మం పోటీ పడుతుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, డ్రైనేజీ, త్రాగునీరు, విద్య, పర్యాటకంగా అన్ని రకాలుగా ఖమ్మం నగరం అభివృద్ధి చెందాలని మంత్రి తుమ్మల పనులు చేస్తున్నారని అన్నారు. పూణే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో పారిశుధ్యం మెరుగు పడిందని అన్నారు. ప్రజల సహకారంతో పూణే కంటే మెరుగ్గా ఖమ్మం నగరాన్ని అందంగా తయారు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఖమ్మంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ శంకుస్థాపన చేయడం జరిగిందని, ఇందులో తొమ్మిదున్నర కిలో మీటర్ల మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పైప్ లైన్, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను 250 కోట్లతో నిర్మిస్తున్నామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలో భాగంగా ఆక్రమణలను తొలగింపుకు సర్వే చేస్తున్నామని, ఆక్రమణల తొలగింపులో ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, కార్పొరేటర్లు చావా నారాయణ రావు, కమర్తపు మురళీ, ఆళ్ల నిరోష, ఇతర కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఈ కార్యదర్శి మాకొద్దు బాబోయ్

మొదటి పేజీ తరువాయి

ఈ సమస్యను ఆరు నెలలుగా గ్రామపంచాయతీ కార్యదర్శి చెబుతూనే ఉన్నామని ఆయన ఏ మాత్రం పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యాన్ని కూడా పట్టించుకోకపోవడంతో వీధుల్లో ఎక్కడి చెత్త అక్కడే పేరుకొని పోయి దర్శనమిస్తోంది. వారానికో పది రోజులకు ఒకసారి తిప్పాపురం గ్రామానికి వచ్చి గ్రామ పంచాయితీలోని సమస్యలను పట్టించుకోకుండా సీదాగా పల్లె ప్రకృతి వనానికి వెళ్లి అక్కడ కాసేపు సేద తీరి మళ్లీ చర్ల వెళ్తారని గ్రామస్తులు తెలుపుతున్నారు. విధుల పట్ల అలసత్వం వహించే అధికారి మాకొద్దు బాబోయ్ అంటున్నారు. అయితే గతంలో కూడా కార్యదర్శి ఆలసత్వంపై పలు ఆరోపణలు రాగా మండల స్థాయి అధికారులు జోక్యం చేసుకొని విధులకు సక్రమంగా వెళ్లాలని కార్యదర్శిని హెచ్చరించి ఏ చర్యలు తీసుకోకుండా వదిలేసారు. అదే అలుసుగా తీసుకున్న కార్యదర్శి విధులకు రాకుండా తన ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నాడని అధికారులు హెచ్చరిస్తే తప్ప ఆయన విధులు ఆయనకు గుర్తు రావా అంటూ తిప్పాపురం గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ పరిధిలో ఉన్న తొమ్మిది గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ కార్యదర్శి ఆ సమస్యను తీర్చడానికి ఎటువంటి ప్రయత్నం చేయడం లేదని మండల స్థాయి అధికారులకు మొర పెడితే తప్ప తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని పై అధికారులకు మొరపెట్టుకోవాలంటే పనులు మానుకొని 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రానికి వెళ్లాల్సిందేనని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థాయి సమస్యలను మండల స్థాయి అధికారులు పరిష్కరిస్తే మరి గ్రామస్థాయిలో ఉన్న కార్యదర్శి ఏం చేస్తారు అని మండిపడుతున్నారు. జిల్లా పంచాయితీ అధికారి తిప్పాపురం గ్రామపంచాయితీ పై దృష్టిసారించి విధులను నిర్లక్ష్యం చేస్తున్న కార్యదర్శిపై చర్యలు తీసుకుని గ్రామాలలోని సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

### సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరచడం లేదు : నూపా తిరుపతి మాజీ సర్పంచ్



మారుమూలన ఉన్న ఆదివాసి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి తెలియపరిచే బాధ్యత పంచాయతీ కార్యదర్శి పై ఉంది కానీ ఆయన తన ఇంట్లో సొమ్మేదో ఇస్తున్నట్లుగా సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు చెప్పకుండా అర్హులైన లబ్దిదారులకు అన్యాయం చేస్తున్నాడు. ఏదైనా సమస్య గురించి ఆయన దృష్టికి తీసుకువస్తే నేను ముందే పై అధికారులతో మాట్లాడాను అని చెబుతారు తప్ప సమస్య మాత్రం పరిష్కారమయ్యే దిశగా కృషి చేయడంలేదు. మా పంచాయతీలోని సమస్యలను పట్టించుకోకుండా పైపైన తిరుగుతున్న కార్యదర్శిపై చర్యలు తీసుకొని ఆయన స్థానంలో శ్రద్ధగా విధులు నిర్వహించే మరొకరిని నియమించాలి

### ప్రజాసమస్యలను గాలికి వదిలేస్తున్న కార్యదర్శి : దబ్బ శంకర్ గ్రామస్తుడు



తిప్పాపురం గ్రామంలో గత ఆరు నెలలుగా వీధిలైట్లు వెలగడం లేదు. పంచాయితీ కార్యదర్శికి ఎన్నిసార్లు చెప్పినా ఆయన పట్టించుకోవడం లేదు. రాత్రివేళ చీకట్లో బయటకు రావాలంటే ఇబ్బంది పడుతున్నాము. అటవీ ప్రాంతంలోని గ్రామం అవడం చేత విష సర్పాలు తేళ్ల జెర్రులు తిరిగే అవకాశం మెండుగా ఉంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకముందే మండల స్థాయి అధికారులు మరమ్మత్తులు చేయించి వీధిలైట్లు వెలిగేలా చూడాలి.

## ఉపాధి హామీ లక్ష్యాలను పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఉపాధి పనులు కల్పించేందుకు ఎక్కువ అవకాశం గల పనులు పై దృష్టి సారించాలని, ఉపాధి కూలీలకు వంద రోజుల పని దినాలు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో చేపడుతున్న ఫారం పాండ్స్, ఫీడర్ ఛానల్ పనులు, రోడ్డు ఫార్మేషన్,ట్రంచ్ వర్కులు, బౌండరీలు తదితర పనులకు సంబంధించి అంశాలపై క్లస్టర్ల వారీగా సమీక్షించారు. క్లస్టర్ల వారీగా చేపట్టే పనులలో లేబర్ మొబలైజేషన్ ఎక్కువగా ఉండాలని, వారికి పని దినాలు కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద జిల్లాలోని ప్రతి రైతు తన వ్యవసాయ భూమిలో ఫారం పాండ్స్ కచ్చితంగా ఏర్పాటు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో బోరు పై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతుల వివరాల జాబితా తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఫారం పాండ్స్ తవ్వడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని, పందిరి సాగు, చేపల పెంపకం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని కలెక్టర్ తెలిపారు. భూగర్భ జలాలను పెంచడం కోసం, ఆనంద కాలంలో నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు ప్రతి రైతు కచ్చితంగా ఫారం పాండ్ లు ఏర్పాటు చేయవలసిందే అని ఆయన స్పష్టం చేశారు. మార్చి 31 వ తారీకు లోపల ఉపాధి హామీ పనులన్నీ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ప్రయోగాత్మకంగా గ్రామాల అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేసేలా, గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు తవ్వకాలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మార్చి 15 తరువాత ఎవరైతే బకాయిలు చెల్లించలేదో వారి వివరాలను ఫ్లెక్సీల ద్వారా గ్రామాలలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయాలని, లేదా ఇంటిముందు డప్పులు వాయించాలని కలెక్టర్ తెలిపారు. త్రాగునీటి సరఫరాలో సమస్యలను సత్వరమే పరిష్కరించి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల ఎల్ వన్ జాబితాను శనివారంలోగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పిడి హౌసింగ్ శంకర్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, పంచాయతీరాజ్ ఈఈ కాశయ్య, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, నలిని, డి ఎల్ పి ఓ సుధీర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పరీక్షల భయాన్ని జయించాలి

మొదటి పేజీ తరువాయి

అనంతరం కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా ముచ్చటించారు. విద్యార్థులతో మమేకమై ఎలా చదువుతున్నారు? టీచర్లు పాఠాలు ఎలా చెపుతున్నారు? పాఠ్యాంశాల బోధన పట్ల అవగాహన కలుగుతుందా? మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటి? అని తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు అందించే నాణ్యమైన విద్యా విధానం, విద్యార్థుల కోసం తయారు చేసినటువంటి ప్రణాళిక, పరీక్షల సమయంలో ధైర్యంగా, ఒత్తిడి లేకుండా ఉండే పలు విషయాలపై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి విద్యార్థికి జీవితంలో ఒక గొప్ప లక్ష్యం ఉండాలని, దాని సాధన దిశగా కృషి చేయాలని,మన లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలో ప్రణాళిక తయారు చేసుకొని క్రమ పద్ధతినతో దిశగా పయనించాలని సూచించారు. పదవ తరగతిఫలితాలు విద్యార్థుల భవిష్యత్తు యొక్క లక్ష్యాలు సాధించడానికి మార్గదర్శకంగా ఉంటాయన్నారు. పదవ తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వస్తాయి అని విద్యార్థులు ఆలోచించకుండా వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని అన్నారు. పదవ తరగతి తర్వాత అనేక ఉన్నత కోర్సులు చేయాలని సూచించారు. నిరంతరం కష్టపడుతూ ఉంటే భవిష్యత్తు మార్గాలు చేరుకోవచ్చని అన్నారు. పరీక్షలకు 10 రోజులే సమయం ఉన్నందున కాలాన్ని వృథా చేయవద్దన్నారు. జిల్లాలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ అన్నారు. అనతరం కలెక్టర్, స్కూల్ టీచర్లకు విద్యా బోధన, పరీక్షల పట్ల పలు సూచనలు చేశారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మరింత బాధ్యత ఉంటుందని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు అధికంగా మన పాఠశాలలో చదువుతారని, వీరిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, జీవితంలో పెద్ద స్థాయికి చేరేలా చూడాలని, పిల్లలు మంచి ఆశయాలు పెట్టుకునేలా మన ఉపాధ్యాయులే నిరంతరం ప్రోత్సహిస్తూ ఉండాలని తెలిపారు. విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేశాం అనేది కీలకమని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఈవో సోమశేఖరశర్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


# దేశంలోనే ఇంకుడు గుంతల నిర్మాణాల్లో జిల్లా అగ్రస్థానంలో ఉండాలి




జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** జల సంచయ్ జన్ భగీదారి క్యాచ్ ద రైన్ అమలులో భాగంగా దేశంలోనే జిల్లాను అగ్రస్థానంలో నిలపటమే లక్ష్యం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం కొత్తగూడెంలోని హమాలీ కాలనీలో జల సంచయ్ జన్ భగీ దారి అమలులో భాగంగా కలెక్టర్ స్వయంగా ఇంకుడు గుంతల నిర్మాణానికి ఎంత సమయం పడుతుంది, ఎలా నిర్మించాలి అని పరిశీలించారు. దీనిలో భాగంగా కలెక్టర్ స్వయంగా ఇంకుడు గుంతను త్రవ్వారు. స్థానికంగా ఉన్న యువకులతో మమేకమై వారితో కలిసి ఇంకుడు గుంటల నిర్మాణాన్ని కలెక్టర్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన భూగర్భ జలాలను అభివృద్ధి పరచడానికి ఇంకుడు గుంతల ఆవశ్యకతను యువకులకు వివరించారు. 1లి1 ఇంకుడు గుంత తవ్వకానికి గంటన్నర సమయం మాత్రమే పట్టిందని, యువకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని, భవిష్యత్తు కాలంలో నీటి ఎద్దడి లేకుండా ప్రతి నీటి బొట్టు వృధా కాకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.ఐ.వి, ఎయిడ్స్, ఉమెన్ ట్రాఫికిగ్, ఉమెన్ ఎంపావర్మెంట్‌పై అవగాహన కార్యక్రమం






**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి, ఎయిడ్స్, ఉమెన్ ట్రాపికింగ్, ఉమెన్ ఎంపొర్మెంట్ పై ఒక రోజు అవగాహన కార్యక్రమము ఐడిఓసి మీటింగ్ హాల్ లో బుధవారం నిర్వహించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా అధ్యక్షతన హెచ్ఐవి, ఎయిడ్స్ తల్లినుండి బిడ్డకు హెచ్ఐవి సోకకుండా తీసుకొవలసిన జాగ్రత్తలు, ఉమెన్ ట్రాపికింగ్ మొదలైన అంశాల పైన అవగాహన కార్యక్రమానికి సిడిపిఓలు, ఎసిడిపిఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ సంస్థ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజ్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని ఎయిడ్స్ నియంత్రణకు తీసుకొనవలసిన జాగ్రత్తలు, చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి షీ టీమ్ ఇన్స్పెక్టర్ రమాదేవి పాల్గొని ఉమెన్ ట్రాఫికింగ్ గురించి తెలియజేసారు. డా. సుకృత, డిప్యూటి డియం అండ్ హెచ్ఓ, డా. మధువరన్, ప్రోగ్రామ్ ఆఫీసర్, డి.సత్యకుమార్, జిల్లా ఎయిడ్స్ ప్రోగ్రామ్ మేనేజర్,యం. రాజెంద్రప్రసాద్ సెక్యూర్ యన్జిఓ ప్రాజెక్ట్ మేనేజర్, పి.రాణి, స్రవంతి, వీరయ్య, స్వామి, నవీన్, సంవతోష రూప, సాహితి, సిడిపిఓలు విజయకుమారి, లక్ష్మీప్రసన్న, తార, అరుణ, జ్యోతి, సలోమి, జయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానాన్ని, మేధాశక్తిని పెంపొందించుకోవడానికి స్టడీ టూర్ నిర్వహించాలి




సీనియర్ ఫ్యాకల్టీ, లైజన్ ఆఫీసర్ లక్ష్మి

**భద్రాచలం ఐటిడిఏ, సూర్య(మేజర్ న్యూస్) -** గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలకు స్టడీ టూర్ నిర్వహించడం వలన చదువుతోపాటు విజ్ఞానాన్ని, మేధాశక్తిని పెంపొందించుకోవడానికి, వివిధ కార్యాలయాలలో జరుగుతున్న పనులు తెలుసుకొని అవగతం చేసుకోవడానికి అవకాశం కలుగుతుందని గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల సీనియర్ ఫ్యాకల్టీ, లైజన్ ఆఫీసర్ లక్ష్మి అన్నారు. బుధవారం భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలోని విభాగాలు, మొబైల్ కోర్టు, గిరిజన మ్యూజియం సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్న అనంతరం ఆమె మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి ఆ శాఖలకు సంబంధించిన అధికారులు విద్యార్థిని లకు తెలియజేశారని అలాగే మొబైల్ కోర్టు ద్వారా గిరిజనుల భూములకు సంబంధించిన విషయాలు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారని, గిరిజన మ్యూజియంలో పాత తరం కు సంబంధించిన కళాఖండాలు ఆచార వ్యవహారాలు సాంస్కృతి సాంప్రదాయాలు కట్టుబాట్లు గురించి విద్యార్థినిలకు తెలియజేయడం జరిగిందన్నారు. వివిధ జిల్లాల నుండి డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలు ఈ విహారయాత్ర ద్వారా ఎన్నో విషయాలు చాలా వరకు తెలుసుకున్నారని, చదువుతోపాటు భవిష్యత్తులో వారు స్థిరపడడానికి ఐటీడీఏ అధికారులు విద్యార్థినిలకు అర్థమయ్యే రీతిలో వివరించి అవగాహన కల్పించారని అందుకు విద్యార్థినిలు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీలు అంజలి. నీలిమ. సింధు, 46 మంది విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల అన్యువల్ ఇంక్రిమెంట్ కొరకు ఆడిట్ నిర్వహణ




**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) -** స్థానిక వై.సీ.ఓ.ఏ క్లబ్ నందు మార్చి నెల అర్హతను అనుసరించి ఎన్.సి.డబ్ల్యూ.ఏ ఉద్యోగులకు అన్యువల్ ఇంక్రిమెంట్ యొక్క బేసిక్ అప్డేషన్ కొరకు కార్పొరేట్ కార్యాలయంలోని ఆడిట్ డిపార్ట్మెంట్ సిబ్బంది వినేష్, వారి బృందం బుధవారం నాడు తనిఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఈ అన్యువల్ ఇంక్రిమెంట్ ఆడిటింగ్ కార్పోరేట్ కార్యాలయముకు వెళ్లి ఆడిటింగ్ జరిగేదని, ఇప్పుడు ఈ ప్రక్రియను ఇల్లందు ఏరియాకు ఆడిట్ డిపార్ట్మెంట్ వారు వచ్చి ఉద్యోగుల యొక్క అన్యువల్ ఇంక్రిమెంట్ మార్చి నెలసరి జీతంతో రావడం కొరకు మరియు ఎటువంటి జాప్యం జరగకుండా ఇంటర్నల్ ఆడిట్ డిపార్ట్మెంట్ వారి యొక్క బృందంతో ఈ ఆడిటింగ్ ను నిర్వహించడం జరిగిందని, ఈ ఆడిటింగ్ లో ఇల్లందు ఏరియా లోని మైన్స్, డిపార్ట్మెంట్ ఉద్యోగుల అన్యువల్ ఇంక్రిమెంట్ ను ఆడిటింగ్ చేయడం జరిగిందని, అలాగే ఆడిటింగ్ లో వ్యక్తపరిచిన సందేహాలను పరిష్కరిస్తూ తగిన సమయంలో సుమారు 394 మంది ఉద్యోగుల యొక్క బేసిక్ అప్డేషన్ ప్రపోజల్ ను ఆడిటింగ్ చేయడం జరిగింది. ఇందులో 307 మంది ఉద్యోగులు డైలీ రిలేటెడ్ వారు ఉండగా 87 మంది మంత్లీ రేటెడ్ ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.జి.యం పర్సనల్ జీవి మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ అజయ్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ లలిత, ఇల్లందు ఏరియాలోని మైన్స్,డిపార్ట్మెంట్లో పని చేస్తున్న సంబంధిత క్లారిటికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నప్రాసన వేడుకకు హాజరైన ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడివాడ వీరభద్రం మనవరాలు నిత్యాన్షిక అన్నప్రాసన వేడుకకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి హాజరై చిన్నారిని ఎత్తుకొని లాలించి దీవించారు. అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కోరం లక్ష్మీ వెంట పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఇల్లందు వైస్ ఎంపీపీ మండల రాము,ఇల్లందు మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్, వార్డు ఇన్చార్జి ఉల్లింగ సతీష్, సీనియర్ నాయకులు కాకాటి భార్గవ్, మాజీ ఎంపీటీసీ పూనమ్ సురేందర్, బండి ఆనంద్, డి శివ, పాయం కృష్ణ ప్రసాద్, అఫ్రీద్, సూరి, తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# లలితా అమ్మ వారి వెండి విగ్రహం బహుకరణ



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం బొల్లోరిగూడెం లో వెలసిన శ్రీ లలత కామేశ్వర స్వామి వారి శివాలయం లో సుమారు రూ 50 వేల విలువ గల సుమారు అర కిలో వెండి గల లలితా అమ్మ వారి వెండి విగ్రహం పాల్వంచ పట్టణానికి చెందిన భక్తులు తూనుగుంట్ల హనుమంతరావు, నాగలక్ష్మి దంపతులు చేతూల మీదుగా ఆలయ ధర్మకర్త శివలెంక అశ్విని కుమార్, కమిటి సభ్యులు శనగ రామచందర్ రావు,ఏటా సుధాకర్ రెడ్డి,హర్షవర్ధన్,సంగ్లోత్ రంజిత్,ప్రేమ్,అరుణ్ లకు బుధవారం అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆకొండి సాయి చైతన్య శర్మ అమ్మ వారి వెండి విగ్రహానికి లలితా సహస్రనామాలతో కుంకుమార్చన గావించారు. ఈ సందర్భంగా వెండి విగ్రహాన్ని ఆలయానికి బహుకరించిన దంపతులను పట్టు వస్త్రాలను ఆలయ ధర్మకర్త, కమిటి సభ్యులు అందచేసారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నో స్మోకింగ్ డే కార్యక్రమం




**ఇల్లందు, సూర్య (మెజర్ న్యూస్) -** నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి బుక్యా ప్రవీణ్ సింగ్ ఆదేశాల మేరకు అకౌంట్స్ అండ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కామర్తపు భానుచందర్ సహకారంతో శ్రీ సాయి గణేష యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కడారి ఉష, రఘునాధపాలెం ఎం జె పి టి బి సి బాయ్స్ రెసిడెన్సీ స్కూల్ లో నో స్మోకింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా ఎస్సె రైటింగ్, అవేర్నెస్, ర్యాలీ నిర్వహించారు. ఇందుకు సహకరిచినందుకు స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.సంజీవరావు, పిఈటి డి క్రిష్ణ, స్కూల్ యాజమాన్యానికి నెహ్రు యువ కేంద్ర వారు కృతజ్ఞతలు తెలియజేసారు.

# రామాలయ నిర్మాణానికి రూ 35 వేలు విరాళం

## లయన్ క్లబ్ సభ్యులు కోనేరు పూర్ణచంద్రరావు విరాళం అందజేత



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని తిప్పనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి దాతలు రూ 35 వేలు ఆర్థిక సహాయం చేశారు. బుధవారం తిప్పనపల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న రామాలయాన్ని కొత్తగూడెం లయన్ క్లబ్ సభ్యులు కోనేరు పూర్ణచంద్రరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం పట్టణానికి చెందిన పబ్బతి శశికిరణ్ రూ 10016 లు, ఆకుల శ్రీనివాసరావు సాయి అంజన మోటార్స్ రూ 10116 లు, పల్లపోతు శ్రీనివాస్ రూ 15,000 లు గుడి నిర్మాణానికి విరాళాలు అందజేశారు. ఈ విరాళాలను పూర్ణచంద్రరావు చేతుల మీదుగా ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ లంక నరసింహారావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గుడి బడి తప్పనిసరిగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఆలయ నిర్మాణాలు చేపట్టడం ద్వారా ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొంది. శాంతి మార్గంలో నడుస్తారని. అలాగే చెడు వెసనాలకు దూరంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కళాకారిని గుగులోతు నీలకు అవార్డు ప్రధానం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**– తెలంగాణ ప్రభుత్వ భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో హైదరాబాదు రవీంద్ర భారతి లో విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో టేకులపల్లి మండలానికి చెందిన తెలంగాణ సంస్కృతిక సారథి సభ్యురాలు అవార్డును అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నీలా కళాకారినిగా సంస్కృతిక రంగంలో చురుకైన పాత్ర పోషించింది. ఆమె సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంస్కృత సారథి విభాగంలో ఉద్యోగ అవకాశాన్ని కల్పించింది.తెలంగాణ సంస్కృతిక సారథి విభాగంలో కూడా తన ప్రతిభను చాటుకుంటుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవడంలో నీలది అందవేసినచేయి. స్వేచ్ఛ భారత్, పచ్చదనంపై, సీజన్ వ్యాధులు మరెన్నోఅవగాహన కల్పించే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవడంలో నీలా చురుకైన పాత్ర పోషిస్తుంది.సంస్కృత రంగంలో ఆమె ప్రతిభను గుర్తించిన ప్రభుత్వ పెద్దలు, అధికారులు రాష్ట్రస్థాయి అవార్డుకు ఆమెను ఎంపిక చేశారు.తెలంగాణ సంస్కృతిక సారథి సభ్యురాలుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తుంది. టేకులపల్లి మండలం, 9వ మైలు తండ గిరిజన గ్రామంలో పుట్టిన నీల అంచలంచలుగా కళా సంస్కృతిక రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగి రాష్ట్రస్థాయిలో అవార్డు అందుకోవడం పట్ల అటు అధికారులు ఇటు ప్రజా ప్రతినిధులు, పలువురు ప్రముఖులు ఆమెను అభినందించారు.

# ఇల్లందు ఏరియా మనుగడకు ఐక్య పోరాటాలు అవసరం

**ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీకే. రాజ్ కుమార్**



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)** : ఇల్లందు ఏరియా మనుగడ కోసం ఐక్య పోరాటాలు అవసరమని, జెకె విస్తరణ ఓసి ప్రారంభం అయ్యేవరకు ప్రస్తుత ఓసి నడిచేలా కృషి చేయాలని ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కే.రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇల్లందు ఏరియా లోని జేకే ఉపరితల గని లో నిర్వహించిన పిట్ మీటింగ్ కు ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ నజీర్ అహ్మద్ అధ్యక్షత వహించగా ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ కే. రాజకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జెకె ఉపరితల గని పని ప్రదేశాలను తనిఖీ చేసారు. అనంతరం నిర్వహించిన పిట్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ బొగ్గు పుట్టిన ఇల్లందు ఏరియా మనుగడ కాపాడుకోవాలని తెలిపారు. ఈనెల 7,8 తేదీలలో సి యండి స్థాయి లో జరిగిన మీటింగ్ లో ఉద్యోగుల సంక్షేమం లో భాగంగా సొంత ఇంటి పథకం, వడ్డీ లేని ఋణం, కార్పొరేట్ స్థాయి వైద్య సదుపాయాలు, ప్లే డే లలో ఎన్-1 ఎత్తి వేయాలని, ప్రస్తుతం వున్న జనరల్ మజ్దూర్, బదిలీ వర్కర్ హోదా పేర్లను మార్చి జనరల్ అసిస్టెంట్ గా చేయాలని, ఇన్కమ్ టాక్స్,సొంత ఇంటి.పథకం, తదితర అంశాలపై మానేజ్మెంట్ తో పూర్తి స్థాయి లో మాట్లాడడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సారయ్య, ఏరియా ఉపాధ్యక్షులు రాజారామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్ ,సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, పిట్ సెక్రెటరీలు బోల్లేద్దు శ్రీనివాస్,జయరాజ్, తిరుమల రావు, కిషోర్, రమేష్, శ్రీనివాస్, ఎస్ రవి, హూసేన్ , నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, రమేష్ కుమార్,వివేక్ కుమార్, ఎన్ ప్రతాప్ కుమార్, జక్కుల శ్రీనివాస్, అమ్మ ఆంజనేయులు, గోపిసింగ్ ప్రసాదరెడ్డి,బొల్లి కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురం గ్రామంలో అభయాంజనేయస్వామి వార్షికోత్సవం





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – టేకులపల్లి మండలం కొప్పురాయి పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం, స్వామివారి కళ్యాణం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో స్వామివారికి కళ్యాణం, హోమము పూజా కార్యక్రమం వైభవంగా చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల వారు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాలు కూడా జరిగినవి జరిగినవి ఈ కార్యక్రమంలో స్వామివారికి గ్రామ ప్రజలు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు కుంజా రవి, పూనం వీరస్వామి, చీమల నరేష్, పూనమ్ నరసింహారావు, కుంజా రమేష్, మొదలగు వారు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ శ్రీనివాసచార్యులు, రాము చార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# ఆర్గానిక్ సేంద్రీయ ఎరువులతో పండించిన పంటలు ఆరోగ్యానికి ఎంతో మేలు





**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**భద్రాచలం ఐటిడిఏ, సూర్య(మేజర్ న్యూస్)** – ప్రజల ఆరోగ్యాన్ని హాని తలపెట్టే పంటలు కాకుండా ఆర్గానిక్ సేంద్రీయ ఎరువులతో పండించిన పంటలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అటువంటి పంటలు పండించే విధంగా ఆదివాసి గిరిజన రైతులకు సాగులో మెలకువలు సూచనలు సలహాలు అందించాలని అభ్యుదయ రైతు లక్ష్మారెడ్డి ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అభినందించారు. బుధవారం బూర్గంపాడు మండలం గుట్ట లక్ష్మీపురం గ్రామంలోని అభ్యుదయ రైతు సేంద్రీయ ఎరువులతో సాగు చేస్తున్న పుచ్చకాయల పంట, మిరప పంట జామకాయ పంటలను ఆయన పరిశీలించారు. పంటలు సాగు చేస్తున్న విధానాన్ని యాజమాన్య పద్ధతుల గురించి రైతును అడిగి తెలుసుకున్నా అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందడానికి ఆర్గానిక్ పంటలు వేసుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. అభ్యుదయ పామాయిల్ మొక్కలు పెంచుతూ అంతర్ పంటలుగా రైతు సాగు చేస్తున్న పుచ్చకాయ పంట, మిరప సాగు చేస్తున్న విధానం చాలా బాగుందని అన్నారు. రూ 20 లక్షల ఖర్చుతో 20 ఎకరాలలో పుచ్చకాయ పంట సాగు చేస్తున్నానని, ఎకరానికి అసాధారణమైన పుచ్చకాయ దిగుబడి వస్తుందని, కలకత్తా వారు అందించే ఈ మ్యాక్స్ విత్తనం ద్వారా ఈ పంట సాగు చేస్తున్నానని మార్కెటింగ్ సౌకర్యం కూడా కలకత్తా వారే కొనుగోలు చేస్తారని, 70 రోజులలో జాగ్రత్తగా కాపాడుకుంటే పంట చేతికి వస్తుందని, ఎకరానికి 25 టన్నుల పుచ్చకాయ దిగుబడి వస్తుందని అలాగే పొన్నుస్వామి సేంద్రియ ఎరువులతో పండించే మిరప తోట నాలుగు ఎకరాల వరకు చేస్తున్నానని ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని పిఓకి తెలిపారు.ఎటువంటి హానికరం లేకుండా ఆరోగ్యకరమైన పంటలు పండిస్తున్న లక్ష్మారెడ్డిని గిరిజన రైతులు ఆదర్శంగా తీసుకొని సేంద్రియ పంటలపై దృష్టి సారించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడి అగ్రికల్చర్ ఉదయభాస్కర్, హార్టికల్చర్ అధికారి వేణుమాధవ్, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ సమావేశాలా..!?...కాంగ్రెస్ మేనిఫెస్టో మీటింగ్‌లా..!?

**అమలు కానీ హామీలను ఎంతో అందంగా వివరించిన గవర్నర్**

**ఏడాదిలో 55వేల ఉద్యోగాలు, దావోస్ పర్యటనలో పెట్టుబడులు అంతా బోగస్**

**రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో మభ్యపెడుతున్నారు**

**గవర్నర్ హోదాను దిగజార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**గత 15 నెలల పాలనలో కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యం**

**కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి**



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**– అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ప్రసంగం బడ్జెట్ సమావేశాలా..!? లేక కాంగ్రెస్ మేనిఫెస్టో మీటింగ్‌లా..!? అన్న అనుమానం కలుగుతోందని, అమలు కానీ హామీలను గవర్నర్ ఎంతో అందంగా వివరించారని కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఏడాదిలో 55వేల ఉద్యోగాలు,దావోస్ పర్యటనలో పెట్టుబడులు అంతా బోగస్ అని, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో మభ్యపెడుతున్నారని, గవర్నర్ హోదాను కాంగ్రెస్ ప్రభుత్వం దిగజార్చిందన్నారు. గత 15 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని బుధవారం నుంచి ప్రారంభమైన బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ బడ్జెట్ ప్రసంగంలో కొత్త విషయాలేవీ లేవని, మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలే చెప్పించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం వల్లే రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయని, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో కాలయాపన తప్ప హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు.అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 55వేల ఉద్యోగాలు ఇచ్చిందని గవర్నర్ మాట్లాడారని, సింగరేణిలో సైతం ఉద్యోగాలు కల్పించామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. అభివృద్ధి వైపు అడుగులు వేయడం కాదని, 20సంవత్సరాలు వెనకకు పోతున్నాం అని ఏడాదిన్న కాలంలోనే ప్రజల వ్యతిరేకతను ఇంత మొత్తంలో కూడబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ తరంలో ఉన్న వారు కలలో కూడా కాంగ్రెస్‌కు ఓటు వేయరని వాస్తవాలు మాట్లాడాల్సిన గవర్నర్ చేత కాంగ్రెస్ కరపత్రం చదివించటం విడ్డూరంగా ఉందని, రాష్ట్ర ప్రజల కష్టాలు, వారి కన్నీళ్లు కనిపించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

# సీనియర్ జర్నలిస్ట్ ఎస్‌వి సూర్యనారాయణకు ఘన సన్మానం





**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)** – ఇల్లందు సీనియర్ జర్నలిస్ట్ సర్వా వెంకట సూర్యనారాయణ ను స్థానిక రాజ్ ప్రింటర్స్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజు ప్రింటర్స్ అధినేత సిహెచ్ వినోద్ కుమార్ సూర్యనారాయణ ను శాలువాతో సత్కరించిన అనంతరం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర విశిష్టమైందని, 1984 నుండి సూర్యనారాయణ పత్రికా రంగంలో పనిచేస్తూ వివిధ పత్రికల ద్వారా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఒక వారధిలా వ్యవహరించి ప్రజల అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. అనంతరం సన్మాన గ్రహీత ఆయన సూర్యనారాయణ మాట్లాడుతూ పత్రికారంగంలో 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తనను సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని, 1984లో ఇల్లందు ప్రాంతానికి వచ్చి ఇండియన్ ఎక్స్ ప్రెస్, ఆంధ్రప్రభ దినపత్రికలో పనిచేశానని, ఆ తర్వాత, విజయవాడలో ఇండియన్ ఎక్స్ ప్రెస్ సబ్ ఎడిటర్ గా పనిచేసిన తరువాత తిరిగి ఇల్లందుకు వచ్చానని, ఆ తర్వాత కొంతకాలం ఉదయం దినపత్రికలోను, అనంతరం గార్డియన్ అనే పత్రికలో, అటుపిమ్మట ఖమ్మంలో వార్త టౌన్ రిపోర్టర్ గా పనిచేశానని అన్నారు. ఆనాడు ప్రింట్ మీడియా ప్రజల్లో ఎక్కువగా ఆదరణ ఉండిందని, తనను జర్నలిస్టుగా గుర్తించి సన్మానించిన రాజ్ ప్రింటర్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. నేడు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా ప్రజలకు ఎంతో ఎంతగానో ఉపయోగపడుతున్నాయని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకొన్న మీడియా రంగానికి రాబోవు కాలంలో కూడా ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజ్ ప్రింటర్స్ సిబ్బంది బొల్లం వీరన్న, ఇందల్ కుమార్, రాకేష్ కుమార్, గాజుల సునీల్ కుమార్, గాలి మదిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అణచి వేతపై బలమైన ఉద్యమం

**-సమాన హక్కులంటున్న సమస్యలు వేధిస్తున్నాయి – ఐద్వా**

కారేపల్లి మార్చి12)



మండలంలోని గాంధీనగర్ లో జరిగిన ఒక సమావేశంలో దేశం లో అనేక రూపాలలో మహిళ అణచివేత సాగు తుందనిదానికి వ్యతిరేకంగా బలమైన ఐక్య ఉద్యమం అవసరమని ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు సూరబాక ధనమ్మ, కే .ఉమావతి లు అన్నారు.కారేపల్లి మండలం గాంధీనగర్, మాణిక్యారం, పాటిమీదిగుంపు లో బుధవారం ఐద్వా అవిర్భావ దినోత్సవాన్ని ఘన ంగా నిర్వహించారు. ఐద్వా పతాకాలను ఈసం లక్ష్మి,ఉమావతి, ధనవ మ్మలు ఎగరవేశారు.ఈసందర్భంగా జరిగిన సభలో ఐద్వా నేత లు మాట్లాడుతూ మహిళలపై పెరుగుతు హింసోన్మాధం పెరిగిందని, మం ిళా చట్టాలు, సమాన హక్కులు ఉన్నా సమస్యలు వేధిస్తున్నాయని ఆవే దన వ్యక్తం చేశారు. పాలకులు మహిళల ఓట్ల కోసం ఆకర్షనీయమైన హామీలు గుప్పించటం తర్వాత విస్మరించటం పరిపాటిగా మారింద న్నారు.బీజేపీ పాలిత రాష్ట్రాలలో మహిళలపై లైంగిక దాడులు హెచ్చుమిరాయన్నారు. రాష్ట్రంలో పేద మహిళలు రూ.2500 అమలు కు నోచుకోలేదని, బస్‌లను గ్రామీణ ప్రాంతాల్లో తిప్పకుండా, బస్‌ల సంఖ్య పెంచకుండా మహిళలకు ఉచిత బస్ సార్ధకత లేదన్నారు. మహిళ సమస్యలపై ప్రజాసంఘాలతో కలిసి ఉద్యమాలు నిర్మించున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు కె.నీలిమ, సూరమ్మ,రామతార, అంబిక, నాగమణి, నిర్మల, రాంబాయి, లత తదితరులు పాల్గొన్నారు

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ అద్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ




**వైరాసూర్యమేజర్ న్యూస్::**

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ అద్వర్యం లో లయన్ ఉండ్రు వరలక్ష్మీ లగడపాటి ప్రభాకరరావు ఆర్థికసహాయం తో ఇందిరమ్మ కాలనీ కీ చెందిన తాళ్ళూ రి భిక్షం ఇటీవల అకాల మరణం చెందగా వారి కుటుంబానికి నిత్యావసర సరుకులు మరియు కార్య కమానికి ఆర్థికసహాయం అందించటం జరిగింది ఈ కార్యక్రమము లో జీయస్టీ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు డీజేయస్ లగడపాటి ప్రభకరరావు జడ్పీ ఉండ్రు వరలక్ష్మీ శ్రీకాంత్ తోటకూర గంగవరపు కిషన్ పాల్గొన్నారు.

## నిషేధిత తంబోలా ఆడుతున్న వ్యక్తులను పట్టుకున్న పోలీసులు

**-3వేలు స్వాధీనం,5 గురు వ్యక్తులపై కేసు నమోదు**

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)

ప్రభుత్వం నిషేధించిన తంబోలా ఆట ఆడుతున్న వ్యక్తులను జూలూరు పాడు పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జూలూరుపాడు గ్రామ శివారు కప్పల కుంట చెరువు సమీపంలో కొందరు వ్యక్తులు ప్రభుత్వంచే నిషేధించబడిన తంబోలా ఆటను ఆడుతున్నారని జూలూరుపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ దయానందం కు నమ్మదగిన సమాచారంతో,సిబ్బందితో కప్పలకుంట చెరువు వద్దకు వెళ్లి మెరుపు దాడి చేసి తంబోలా ఆట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు.వారి వద్ద నుండి 3500 రూపాయల నగదును స్వాధీనపరుచుకున్నామని పేర్కొన్నారు.జూలూరుపాడు కు చెందిన ఐదుగురు వ్యక్తులను పోలీసు స్టేషన్ కు తరలించి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తంబోలా ఆట ఆడుతున్న వారిపై కేసు నమోదు చేసామని తెలిపారు.

## 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు, పెన్సిల్స్ స్కేల్స్ వితరణ

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 12 :**



పట్టణంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో గురుకుల పాఠశాలలోని సుమారు 355 మంది 10 వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు సత్తుపల్లి ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వ ర్యంలో బుదవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేల్ లను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అందజేశారు సత్తుపల్లి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను పలువురు కొనియాడారు డాక్టర్ దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ పాఠశాల గురుకుల పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు 10 వ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ, మంచి ర్యాంకులు సాధించాలని విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ ప్యాడ్ గిఫ్ట్ ను మీకు అందజేయడం జరిగిందని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎందరో ఈ దేశంలో గొప్ప గొప్ప స్థాయికి ఎదిగారని మీరు కూడా ముందు ముందు మంచి భవిష్యత్తులో నిలబడాలని కోరుకుంటూ నా భార్య మీ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నేను ఈ ప్యాడ్లు అందిస్తున్నామని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మేము గెలిచిన తర్వాత ఈ నియోజకవర్గంలో విద్య, వైద్యం, రైతు అనే నినాదంతో ముందుకు సాగటం జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో కాస్మోటిక్ మెస్ చార్జీలు పెంచడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థినీ విద్యార్థులకు అద్భుతమైన అవకాశాలు కల్పిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కు ధన్యవాదాలు తెలియజేశారు ఇలా విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి పలు విషయాలను మాట్లాడిన డాక్టర్ మట్టా దయానంద్ మహిళా దినోత్సవం సందర్భంగా చిన్నారులు నృత్య ప్రదర్శన, ఉపాధ్యాయుల పాటలతో కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆర్ డీ ఓ, యం ఈ ఓ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్,కల్లూరు ఏ యం సీ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏ యం సీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, లక్కినేని కృష్ణ , మండల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్చి 22న ఖాళీ పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహణ.....

**-జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కే.వి. చంద్ర శేఖర్ రావు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మార్చి 22 న జిల్లా న్యాయ సేవాధికారి సంస్థలో ఖాళీ పోస్టుల భర్తీ కోసం పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖర్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఖమ్మంలో గల ఉద్యోగాలకు నోటిఫికేషన్ నెం. 4/2024 ను 13 నవంబర్, 2024 న జారీ చేశామని, దాని ప్రకారం సంబంధిత ఉద్యోగాలకు చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో మార్చి 22న ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల నందు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్టేనో/ టైపిస్టు పరీక్ష ఉదయం 9.00 గంటల నుంచి ఉదయం 9.45 వరకు, టైపిస్ట్ కం అసిస్టెంట్ పరీక్ష ఉదయం 10.15 గంటల నుంచి ఉదయం 11.00 గంటల వరకు,

జూనియర్ అసిస్టెంట్ పరీక్ష మధ్యాహ్నం 12.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, రికార్డు అసిస్టెంట్ పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు %https://khammam.dcourts.gov.in% వెబ్ సైట్ ద్వారా తమ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పిండి వంటలు చేస్తుండగా అగ్ని ప్రమాదం

**- రూ 2.లక్షల మేర ఆస్తి నష్టం.**





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

పిండి వంటలు చేస్తుండగా గ్యాస్ లీకై అగ్నిప్రమాదం చోటు చేసుకున్న సంఘటన న సత్తుపల్లి పట్టణంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. అగ్ని మాపక సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపూర్ కాలనీ రోడ్ నెంబర్ 4 కు చెందిన జే వెంకటేశ్వరరావు, అంజమ్మ ఇంట్లో సాయంత్రం 4 గంటల సమయంలో పిండి వంటలు చేస్తుండగా గ్యాస్ లీకై అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాద సమయంలో పక్కనే ఉన్న వాషింగ్ మిషన్, ఫ్రిడ్జ్, ఇంటి తలుపులు, కిటికీలు, ఇతర గృహపకరణ వస్తువులు పూర్తిగా దగ్ధం అయ్యాయి, కుటుంబ సభ్యులకు సురక్షితంగా బయటపడ్డారు, స్థానికులు సమాచారం మేరకు సత్తుపల్లి అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు. సుమారు రెండు లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగిందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం యూత్ కాంగ్రెస్ ఇంచార్జీగా అంజిని

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జీగా నేలకొండపల్లి కి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని నియమించారు.ఈ మేరకు గురువారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా అంజిని మాట్లాడుతూ...తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో ప్రతీ ఇంటికి వెళ్లి వివరించే కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యూత్ కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా పలువురు అంజిని ని అభినందించారు.

# ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలాగా వీధి వ్యాపారుల ప్రాంగణం తీర్చిదిద్దాలి...

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -కొనుగోలుదారుల రద్దీ దృష్ట్యా మరిన్ని వసతులు ఏర్పాటు

## -పాతబస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణంను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మౌళిక వసతుల కల్పనలో రాజీపడకుండా ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీధి వ్యాపారుల ప్రాంగణం అనువుగా ఉండే విధంగా ప్రణాళిక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం ను ఆకస్మికంగా సందర్శించారు. కూరగాయలు అమ్మే షెడ్డ్ లు, స్టాల్స్, తోపుడుబండ్లను చూస్తూ ప్రాంగణం మొత్తం కలియతిరిగి కలెక్టర్ పరిశీలించారు. కూరగాయల వ్యాపారులతో కలెక్టర్ ముచ్చటించారు. సమస్యలు ఏమైనా ఉన్నయా, ఇంకా ఏలాంటి వసతులు అవసరం ఉన్నాయి అని అడిగి తెలుసు కున్నారు. సరిపడా షెడ్లు లేవని,



కొంతమంది వ్యాపారులు పట్టాలు కట్టి వ్యాపారం చేసుకుంటున్నామని చెప్పారు. లైటింగ్ విద్యుత్ స్విచ్ బోర్డు ఏర్పాటు చేయాలని, వర్షాలు పడితే ప్రాంగణం బురదతో నీళ్లు నిలిచిపోతాయని అన్నారు. వ్యాపారులకు రెండు టాయిలెట్ కావాలని సమస్యలను చెప్పారు. క్షుణ్ణంగా సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ తక్షణమే స్పందించి, సమస్యలకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారులను పంపించి ప్రతిపాదనలు సిద్దం చేయించి, పనులు చేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కల్గించకుండా వారికి నమ్మకం పెంచేలాగా మర్యాదతో వ్యాపారం చేయాలని వ్యాపారులకు కలెక్టర్ తెలిపారు.

# జిల్లా విద్యుత్ శాఖ అధికారిని కలసిన గ్రానైట్ పరిశ్రమల ప్రతినిధులు





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
జిల్లా విద్యుత్ శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఇనుగుర్తి శ్రీనివాసాచారి ను జిల్లా గ్రానైట్ పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా గ్రానైట్ పరిశ్రమల కు సంబంధించిన విద్యుత్ సమస్యలపై సమగ్ర చర్చ జరిగింది. పరిశ్రమలకు నిరంతర నాణ్యమైన విద్యుత్తు అందజేయడమే కాక ఎటువంటి సమస్యలకైనా నేరుగా జిల్లా కార్యాలయాన్ని యాన్ని సంప్రదించవచ్చని ఈ సందర్భంగా ఎస్ ఈ తెలియజేశారు. అధికారులు , క్షేత్రస్థాయి సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రతినెల 12వ తారీకున ప్రత్యేకంగా హెచ్ టి వినియోగదారులకు సమావేశం నిర్వహిస్తామన్నారు. ఖమ్మం రూరల్ డి ఇ నాగేశ్వరావు, డి ఈ టెక్నికల్ బాబురావు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీధర్, ఏ డి ఈ కమర్షియల్ నాగమల్లేశ్వరరావు, యూనియన్ అధ్యక్షులు పాటిబండ్ల యుగంధర్, జనరల్ సెక్రెటరీ కమర్తపు గోపాలరావు , ట్రెజరర్ పరమేశ్వర రెడ్డి , శ్రీనివాస రెడ్డి ఇతర ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# దాసాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా చావా శ్రీనివాసరావు

**వైరా టౌన్(సూర్య న్యూస్):-**
వైరా రిజర్వాయర్ ప్రాజెక్టు అలుగుల వద్ద గల పురాతన దాసాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యుల సమావేశం శ్రీ చింత నిప్పు వెంకటయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో గత నెల 23వ తారీకు నాడు జరిగినటువంటి శ్రీ హనుమాన్ చాలీసా సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహెూత్సవము మరియు అన్నదాన కార్యక్రమాలకు వచ్చినటు వంటి విరాళాలు మరియు అయిన ఖర్చులు మొదలగు అంశాలు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా దాసాంజ నేయ స్వామి ఆలయ కమిటీని (స్వచ్ఛంద ఆలయ సేవ, కార్యక్రమాల నిమిత్తం ) పునర్వ్య వ్యవస్థీకరించారు. ఆలయ కమిటీ అధ్యక్షులుగా చావా శ్రీనివాసరావు ను ఏకగ్రీవంగా ప్రకటించారు .గౌరవాధ్యక్షులుగా ముళ్ళపాటి సీతారాములు,పెద్దిరెడ్డి రామకృష ఉపాధ్యక్షులుగా మన్నేపల్లి ప్రదీప్ ప్రధాన కార్యదర్శి గా ఏలూరు వెంకటేశ్వరరావు కోశాధికారిగా మిట్టపల్లి కిరణ్ కుమార్ సహాయ కార్యదర్శిగా పెద్దప్రోలు లక్ష్మయ్య ఉపాధ్యక్షురాలుగా శ్రీమతి మాదినేని సునీత మహిళా కార్యదర్శిగా శ్రీమతి రాయల అన్నపూర్ణ కార్యదర్శులుగా శ్రీఎరమల శ్రీనివాస రెడ్డి . శ్రీజాలాది కోటేశ్వరరావు శ్రీ తాళ్లపల్లి కృష్ణారావు శ్రీ హరి రమేష్ శ్రీ గ్రంధే విశ్వేశ్వరరావు లను ఎన్నుకున్నారు.అదేవిధంగా దాసాంజనేయ



స్వామి ఆలయ పరిసరాల లో ఉన్న ఉప్పలమ్మ తల్లి మరియు ఎల్లమ్మ తల్లి గుడుల అభివృద్ధి కమిటీని కూడా నిర్వాహకులు ప్రకటించారు. గుడులు అభివృద్ధి చైర్మన్ గా పెద్దిరెడ్డి రామకృష్ణ సభ్యులుగా ఊరు కొండ శ్రీనివాసరావు బండారుపల్లి రవీంద్రబాబు , రాచబంటి నాగరాజు, చెరుకూరి శ్రీనివాసరావు, రేగళ్ల శ్రీనివాసరావు ,చావా కాంతారావు వెలిశెట్టి నరసింహారావు మేక నాగేశ్వరరావు మాడపాటి కిషోర్లను ఏకగ్రీవంగా ఆమోదించారు చైర్మన్ లుగా ఎన్నికైన చావా శ్రీనివాస రావును పెద్దిరెడ్డి రామకృష్ణను చింత నిప్పు వెంకటయ్య ఊరుకొండ వెంకటేశ్వరరావు తదితరులు అభినందన తెలిపి ఘనంగా సన్మానించారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

## సింగరేణి గ్రామంలో ఎంఆర్‌పీఎస్ దీక్షలు..



**సింగరేణి(కారేపల్లి మార్చి12)**
మండల కేంద్రంలోని ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో కారేపల్లి రిలేనిరహార దీక్షలు చేస్తున్నారు. దీక్షలనుద్దేశించి ఆసంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ జాబితాలోని అన్ని కులాలకు సమన్యాయం జరగాలన్నారు. వర్గీకరణలో తేడాలుంటే వెంటనే సవరణలు చేసి చట్టబద్ధం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం నిర్వహించే అసెంబ్లీ సమావేశాలలోనే చట్టబద్ద చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈరోజు బుధవారం దీక్షలో కూర్చున్న వారు ఆదెర్ల నాగరాజు,నాగేంద్రబాబు, దామెర్ల నాగరాజు,వెలగాడు,ఉపేందం, కాంపాటి రవి,సాంబ,ఆదేర్ల హరి,ఆదెర్ల శంకర్,కేశగాని బాలకృష్ణ ఆదెర్ల రామారావు, ఆదేర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నో స్మోకింగ్ డే ప్రోగ్రాం




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి బుక్యా ప్రవీణ్ సింగ్ ఆదేశాల మేరకు అకౌంట్స్ అండ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కమర్తపు భానుచందర్ సహకారంతో శ్రీ సాయి గణేష యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కడారి ఉష, రఘునాధపాలెం ఎం.జే.పి.టి.బి.సి బాయ్స్ రెసిడెన్సీ స్కూల్ లో నో స్మోకింగ్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన ,రైటింగ్, అవేర్నెస్, ర్యాలీ నిర్వహించారు. ఇందుకు సహకరిచినందుకు స్కూల్ హెచ్.ఎం. పి.సంజీవరావు, పి.ఈ.టి. డి. క్రిష్ణ, స్కూల్ యాజమాన్యానికి నెహ్రు యువ కేంద్ర వారు కృతజ్ఞతలు తెలియజేసారు.

# వేరు వేరు సంఘటనలో ఇద్దరు మృతి





**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
మండల పరిధిలోని సాంతినగర్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢి కొట్టిన ప్రమాదంలో దుద్దపుడి గ్రామానికి చెందిన అమర్లపుడి.పుల్లయ్య (63)మృతి చెందిన సంఘటన బుదవారం చోటు చేసుకుంది.తనికెళ్ళ సమీపంలోని ఎన్ ఎస్ పి కాలువలో సుమారు 40 ఎడ్లు వయస్సున్న గుర్తు తెలియని శవాన్ని గుర్తించిన స్ధానికులు పోలీస్ లకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాల వద్దకు చేరిన పోలీస్ లు విచారణ చేపట్టారు.అన్నపౌండేషన్ శ్రీనివాసరావు ఎన్ ఎస్ పి కాలువలో ఉన్న శవాన్ని బయటకు తీశారు.పుల్లయ్య షుగర్ పరీక్ష లు కోసం దుద్దపూడి గ్రామం నుండి బుదవారం ఉదయం ద్విచక్ర వాహనం తో వైరా హాస్పటల్ కు వెళుతున్న క్రమంలో జాతీయ రహదారి దాటే సమయంలో ఖమ్మం నుండి వైరా వైపు వెల్లె గుర్తు తెలియని వాహనం ఢి కొట్టి%శీ%ది.ఈ ప్రమాదంలో పుల్లయ్య కు తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడే మృతి చెందినట్లు గుర్తించారు.పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునారు.

# బెతాళ్లపాడు పంతులు తండాలో అగ్ని ప్రమాదం

## -పూరిల్లు దగ్ధం.. సర్వం కోల్పోయి నిరాశ్రయులైన కుటుంబం

## -అగ్నికి ఆహుతైన 20 బస్తాల వడ్లు, -3తులాల బంగారం, రూ 80వేలు

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) - మండలంలోని బేతాళపాడు గ్రామపంచాయతీ శివారు పంతులు తండాలో బుధవారం అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో గుగులోత్ రాందాస్ అనే వ్యక్తి ఇల్లు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయింది. ఈ ప్రమాదంలో గుమ్మిలో నిలువ ఉంచిన 20 బస్తాల వడ్లు, బీరువాలోని మూడు తులాల బంగారం, రూ 80 వేలు కాలి బూడిదయ్యాయి. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన రాందాస్ కుటుంబం నిరాశ్రయులయ్యారు. ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. కట్టు బట్టలు మాత్రమే మిగిలాయంటూ ఆ కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. స్థానికులు మంటలు ఆర్పడానికి ప్రయత్నం చేసినప్పటికీ వారి ప్రయ త్నాలు ఫలించలేదు. ఇంట్లో బియ్యం,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు,పిల్లల చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు, విలువైన దస్త్రాలు కాలిపో యాయని రాందాస్ కుటింబికులు రోదిస్తున్నారు. అగ్ని ప్రమాదం సంభవించిన సమాచారం తెలిసిన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాసు నాయక్ బాధిత కుటుంబ సభ్యులను ఫోన్లో పరామ ర్శించారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని భరోసానిచ్చారు.





# ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థ కాగ్నిజెంట్‌కు ఇద్దరు యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

ఖమ్మం (సూర్య బ్యూరో): ప్రముఖ సాఫ్ట్వేర్ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్కు తమ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. జాతీయ స్థాయిలో వివిధ దశలలో నిర్వహించిన అర్హత పరీక్షలలో తమ కళాశాలకు చెందిన ఆర్. నితిన్, ఆర్. మృధిని అత్యంత ప్రతిభను కనబరచి ఉద్యోగాలను సాధించారని కృష్ణ తెలిపారు. అటానమస్ హోదాను సాధించిన అనంతరం తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించడం ద్వారా ఈ ఫలితాలు సాధించగలిగామని వారు తెలిపారు. వివిధ దశలలో నిర్వహించిన ఎంపిక పరీక్షలలో మొదట ఆన్లైన్ టెస్ట్ ద్వారా 45 మంది ఎంపిక చేయ్యగా, హెచ్. ఆర్. రౌండ్కు 4 గురు అర్హత సాధించారని, వీరిలో ఇద్దరు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 4 లక్షల నుండి 6.75 లక్షల పై చిలుకు వార్షిక ఆధాయం పొందుతారని వారు తెలిపారు. 35 కు పైగా అభివృద్ధి చెందిన దేశాలలో విస్తరించిన సాఫ్ట్వేర్ సంస్థ కాగ్నిజెంట్ కు తమ కళాశాల విద్యార్థులు జెన్సి ఇంజనీర్ గా ఎంపిక అవ్వడం తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. సూపర్ సెట్ ద్వారా నిర్వహించిన ఈ ఎంపిక ప్రక్రియ అత్యంత కఠినమైనదని, కమ్యూనికేషన్స్, ఆప్టిట్యూడ్, కోడింగ్ మరియు హెచ్. ఆర్. వంటి వివిధ దశలలోను కూడా తమ విద్యార్థులు రాణించటం పట్ల వారు హర్షం వ్యక్తం చేసారు. తదనంతర కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా.జె. రవీంద్రబాబు, డా. యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కందుకూరు వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

## - నేటి నుండి ఎడ్ల బండలాగుడు పోటీలు ప్రారంభం.

## - ప్రారంభించనున్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్..







సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: సత్తుపల్లి నియోజకవర్గం, వేంసూరు మండలం, కందుకూరు గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు స్వామివారి కళ్యాణం, రెండవ రోజు గురువారం నుండి ఎడ్ల బండలాగుడు పోటీలు ప్రారంభమవుతాయని ఆలయ చైర్మన్ ఒగ్గు సత్యనారాయణ రెడ్డి తెలిపారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవముల సందర్భముగా గొర్ల సత్యనారాయణ రెడ్డి (బుల్లిబాబు) జ్ఞాపకార్థం జాతీయ స్థాయి ఒంగోలు జాతి వృషభ రాజముల బండ లాగుడు ప్రదర్శనలు 3 రోజుల పాటు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాలను సత్తుపల్లి శాసన సభ్యురాలు డా. మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారన్నారు.

ఆంధ్ర ,తెలంగాణ రైతు సోదరులు ఎడ్ల జతలతో పాల్గొని పోటీలను జయప్రదం చేయవలసినదిగా కమిటి బాధ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో గొర్ల వెంకటప్పారెడ్డి, కొప్పుల వెంకటేశ్వర రెడ్డి, తెలగారపు చెన్నారావు, బూరుగు విజయ్ కుమార్,సందెపోగు పుల్లయ్య, ఎస్.కె మౌలాలి.బండి లక్ష్మారెడ్డి, మేడిది ఈశ్వరాచారి, చీపు రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# కాకర్లలో పొలం బాట నిర్వహించిన విద్యుత్ అధికారులు

## -కాకర్ల విద్యుత్ సబ్ స్టేషన్ స్థలం పరిశీలన



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)- మండలంలోని కాకర్ల గ్రామంలో విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మహేందర్, డిఈ రంగస్వామి, ఏడిఈ రవి, మండల విద్యుత్ ఏఈ సతీష్ పాల్గొని రైతులతో మాట్లాడారు. అధికారులు మాట్లాడుతూ పొలాల వద్ద విద్యుత్తు మోటార్లకు కేపాసిటర్ లను ఏర్పాటు చేసుకోవాలని, పొలాలు, ఇండ్ల వద్ద విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా రైతులు, ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కాకర్ల విద్యుత్ సబ్ స్టేషన్ కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.సబ్ స్టేషన్ నిర్మాణ ఏర్పాటుకు స్థలం పరిశీలించి విధివిధానాలు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, వందనపు సత్యనారాయణ, అల్లాడి లింగారావు,చావా వెంకట రామారావు, పుల్లయ్య, చావా క్రిష్ణయ్య, ఓర్సు కృష్ణ, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన దిండిగల రాజేందర్



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- హైదరాబాద్ నగరంలోని నందినగర్ లో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను బుధవారం బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు దిండిగాల రాజేందర్ కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రజల గ్రౌండ్ రిపోర్ట్ , పార్టీ నిర్మాణం వచ్చే నెల నుండి నిర్వహించనున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పార్టీ సిల్వర్ జూబ్లీ సందర్భంగా వరంగల్ నగరంలో ప్రతిష్టాత్మకముగా లక్షలాది మందితో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ జయప్రదం చేసేందుకు కృషి చేయాలని కెసిఆర్ రాజేంద్ర్ కు సూచించారు. పాలక కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక విధానాలను, ఎన్నికలలో హామీ ఇచ్చిన 6 గ్యారెంటీలతో పాటు 420 హామీల అమలు కోసం ప్రజా క్షేత్రంలో నిలదీయాలని, రైతులు ఇతర వర్గాల ప్రజల ఎదురుకొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# జాతీయ యూత్ అథ్లెటిక్స్‌లో రజతం గెలుపొందిన వైశాలి





ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): పాట్నలో నిర్వహించిన జాతీయ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో ఖమ్మం కు చెందిన వైశాలి హెప్టాథ్లెన్ ఈవెంట్ నందు అత్యంత ప్రతిభ చూపి రజత పతకం సాధించడం జరిగినది. ప్రథమ ద్వితీయ స్థానాలకు హోరాహోరి గా జరిగిన పోటీలో 45 పాయింట్స్ తేడాతో ద్వితీయ స్థానం కైవసం చేసుకోవడం జరిగింది. కేరళ ప్రథమ స్థానం సాధించింది. వైశాలి మెడల్ సాధించడం పట్ల డి.వై.ఎస్ ఓ సునిల్ రెడ్డి కోచ్ గౌస్ సంఘ గౌరవ అధ్యక్షులు నున్న రాధాకృష్ణ అథ్లెటిక్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మందుల వెంకటేశ్వర్లు షఫీక్ అహ్మద్ సంఘ సభ్యులు కృష్ణయ్య సుధాకర్ శశి రవి వెంకటేశ్వర్లు హాజీరా ఫాతిమా చిన రామయ్య అంతర్జాతీయ అథ్లెట్ పవనుకుమార్ శ్రీనివాస్ హాలీం ముజాహిద్ నవీద్ తదితరులు అభినందనలు తెలిపారు.

# సమగ్ర వ్యవసాయంతోనే అధిక దిగుబడులు సాధించవచ్చు




జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) – సమగ్ర వ్యవసాయం తోనే అధిక దిగుబడులు సాధించవచ్చు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం రామవరం లోని రైతు వేదికలో వాలంటరీ, రాజేంద్రనగర్ హైదరాబాద్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ బృందంతో ఏఈ ఓ లకు, రైతులకు నీటి నిర్వహణ, మట్టి, నీటి సంరక్షణ, యాజమాన్య పద్ధతులపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర వ్యవసాయంతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని ఇందుకుగాను నీటి కుంటల నిర్మాణం, మునగ సాగు, ఆయిల్ ఫామ్, అజోల్ల పెంపకం, తిప్ప, కరక్కాయ వంటి ఔషధ మొక్కలను పుట్టగొడుగుల పెంపకం, పెంపకం, తుల పెంపకం ద్వారా రైతులు అదనంగా ఆదాయం సంపాదించవచ్చని, ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని ఏఈఓ లను ఆదేశించారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమంలో డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్, ప్రకృతి వ్యవసాయం, పంట మార్పిడి, జిల్లాలోని వ్యవసాయకు సంబంధించిన ప్రస్తుత పంటల యొక్క సమస్యలు వాటి పరిష్కారాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, వాలంటరి డైరెక్టర్ విజయ గౌరీ, వ్యవసాయ సహాయ సంచాలకులు నరసింహారావు, వాలంటరీ ఏడిఏ సునీత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు నీళ్లు చండ్రుగొండ మండలానికి ఇవ్వాలి సిపిఎం




మండలంలో ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలి

సీతారామ ప్రాజెక్టు కెనాల్ వద్ద సిపిఎం నాయకులు నిరసన

చండ్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) – చండ్రుగొండ మండలం లో ఉన్న ప్రతి ఎకరాకు సీతారామ ప్రాజెక్టు కెనాల్ ద్వారా సాగునీరు అందించాలని సిపిఎం పార్టీ మండల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని బెండలపాడు గ్రామ శివారులో ఉన్న సీతారామ ప్రాజెక్ట్ కెనాలును సిపిఎం మండల పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఈ మండలానికి చెందిన రైతులకు కూడా సాగునీరిందించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 20 సంవత్సరాలుగా అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. దాని ఫలితంగానే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణం చేపట్టిందని తదనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ప్రాజెక్టు పేరు మార్చి సీతారామ ప్రాజెక్టు గా నామకరణం చేసి ఈ ప్రాంతం మీదుగా కాలువ నిర్మించడం జరిగింద న్నారు. ఈ కాలువ నిర్మాణం కోసం మూడు మండలాల రైతులు తమ పంట పొలాలను ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింద న్నారు. కానీ నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మూడు మండ లాలకు నీళ్లు ఇవ్వకుండా తీసుకెళ్లడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇప్పటికే రైతాంగం సరైన వర్షాభావ పరిస్థితులు లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారని. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి డిస్ట్రిబ్యూషన్ కాలువలు ఏర్పాటు చేసి ఈ ప్రాంత రైతులందరికీ సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులందరినీ ఏకతాటిపై తీసుకొచ్చి ప్రభుత్వంపై దశలవారి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ పెద్దిని వేణు, మండల పార్టీ కమిటీ సభ్యులు ఐలూరి రామిరెడ్డి, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రామదుగు వెంకటాచారి, రాయి రాజా, ఎస్కే నాగుల్ మీరా, గోగుల తిరుమల రావు, చల్లపల్లి రాజా, చల్లా కృష్ణయ్య, దాసరి సీతారాములు, హనుమంతరావు, గుర్రం ప్రతాప్, బన్నె వెంకటేశ్వర్లు, బాలికుంట, గుర్రాయిగూడెం, గ్రామ శాఖ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంవత్సర లక్ష్యాలను పూర్తి చేయాలి : కలెక్టర్ జితేష్ వి పాటిల్




సూర్య (మేజర్ న్యూస్) – ఈ ఆర్థిక సంవత్సర ముగింపులోగా ప్రాధాన్యతా రంగ రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన 2024-25 ఆర్థిక సంవత్సర మూడవ త్రైమాసిక డిసిసి, డిఎల్ ఆర్సి సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ సంక్షేమ శాఖల ద్వారా ఆర్థిక సంవత్సర ముగింపులోగా రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో ఉన్న అన్ని వనరులను సద్వినియోగం చేసుకుంటూ, యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించే విధంగా, రైతులకు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఆదాయం పెంచే విధంగా వివిధ ప్రణాళికలతో జిల్లా యంత్రాంగం ముందుకు వెళ్తోందనీ, బ్యాంక్ అధికారులు అర్హత కలిగిన వారికి రుణాలు సకాలంలో ఇవ్వడం ద్వారా లక్ష్యాలు సాధించవచ్చు అన్నారు. వార్షిక ఋణ ప్రణాళిక (ఏసీపీ) కింద బ్యాంకుల పనితీరు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ఎజెండా అంశాలు మొదలైనవాటిని సమీక్షించారు. రాబోవు 2025-26 ఆర్థిక సంవత్సరానికి నాబార్డ్ ద్వారా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. నాబార్డ్ ప్రతి జిల్లాకు ప్రతి సంవత్సరం పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ %ళి%పిఎల్పి%రి%ని సిద్ధం చేస్తుంది. ప్రాధాన్యతా విభాగంలో జిల్లాలో అందుబాటులో ఉన్న భౌతిక, ఆర్థిక సామర్థ్యాన్ని అంచనా వేస్తుంది. దీని ఆధారంగా, జిల్లాలోని లీడ్ బ్యాంక్ వివిధ బ్యాంకుల ద్వారా అమలు చేయడానికి వార్షిక జిల్లా క్రెడిట్ ప్లాన్ (ఏసీపీ)ని సిద్ధం చేస్తుంది. నాబార్డ్ పి ఎల్ పి ద్వారా నిర్దేశించిన లక్ష్యాలు: పంట ఉత్పత్తి, నిర్వహణ, మార్కెటింగ్ కోసం రూ 2284.12 కోట్లు, వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాల కోసం టర్మ్ లోన్ రూ 1362.50 కోట్లు, వ్యవసాయం మౌలిక సదుపాయాలు కోసం రూ 31.40 కోట్లు, అనుబంధ కార్యకలాపాలు కోసం రూ 159.96 కోట్లు, సూక్ష్మ చిన్న మరియు మధ్యతరహా సంస్థలు (ఎం ఎస్ ఎం ఈ ) కోసం రూ 847.80 కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగ రుణాలు రంగాలు విద్య హౌసింగ్ సోషల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రెన్యూవబుల్ ఎనర్జీ మొదలైనవి కోసం రూ 198.19 కోట్లు సహా జిల్లా మొత్తం ప్రాధాన్యతా రంగానికి రూ 4883.98 కోట్లుగా నాబార్డ్ ఆర్థిక అంచనా వేసింది. ఈ కార్యక్రమంలో పి.డి.డి.ఆర్.డి. ఎ విద్యా చందన, నాబార్డ్ డిడిఎం సుజిత్ కుమార్, రిజర్వ్ బ్యాంక్ ఎల్.డి.ఓ. సాయి చరణ్ రెడ్డి, ఎల్డిఎం రామిరెడ్డి ,బ్యాంక్ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా రాయి పాపయ్య పండగ

గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – నాయకపోడు కుల దైవం.. రాయిపాపయ్య (అనమాల కన్నయ్య) పండగ బుధవారం మండల కేంద్రంలో ప్రారంభమైంది. గురు, శుక్రవారాల వరకు ఈ పండగ ఆదివాసి నాయకపోడు సాంప్రదాయాల నడుమ ఘనంగా నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాయి పాపయ్య లక్ష్మీదేవి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గుండాల మండల ఆదివాసీ నాయకపోడు కులసంఘం అధ్యక్షులు, నిర్వాహకులు చేబోతు రంజితకుమార్, దబ్బ గిరిబాబు, దేవిరెడ్డి సీతారాములు, గోవింద నర్సింహారావు, సింగం కుమార్, చేబోతు రవి, చేబోతు రాజు, దబ్బ శోభన్ బాబు, దేవిరెడ్డి వీరకుమార్, గోవింద బుజ్జిబాబు, చేబోతు రాజబాబు, చేబోతు రమేష్, దబ్బ దేవేందర్, పాండ్ల నగేష్, మేకల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానం.. మహా ప్రసాదం

టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)– ఆలయాలలో నిర్వహించే అన్నదానం మహా ప్రసాదం లాంటిదని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. విజయ విఘ్నేశ్వర దేవాలయం కమిటీ సభ్యులు ప్రతి బుదవారం చేస్తున్న అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న నాగా సీతారాములు మాట్లాడుతూ మానవ జన్మ మహా గొప్పదని, అందులో భక్తి మార్గం చాలా గొప్పది ,మన సంపాదనలో కొంతైనా భక్తి మార్గం అన్న ప్రసాదం లాంటి కార్యక్రమాలు చేయాలన్నారు. భగవంతుడికి నచ్చేది ఒకటేనని పేదలకు అన్నదానం, వస్త్ర దానం ఎంతో అవసరం మనకు తోచిన విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు వాసు, అనూప్ ఖండేల్ వాల్, సంకా శ్రీనివాసరావు, రాము, జయప్రకాష్, బొబ్బాల వెంకట్ యాదవ్, లింగయ్య, గణేష్, నాగేశ్వరావు, శ్రీనివాసరావు, సాయిచంద్ మరియు విజయ విగ్నేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజనులు సాగు చేసుకునే వెంగళరావు ప్రాజెక్టు అలుగు తెగిపోవడం బాధాకరం

వెంగల్ రావు ప్రాజెక్టు అలుగు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

ఈనెల 17వ తేదీన జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ ప్రాజెక్ట్ సందర్శన

మాజీ మంత్రి జలగం ప్రసాదరావు




చండ్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చండ్రుగొండ గిరిజన ప్రాంతంలోని జలగం వెంగళరావు సాగునీటి ప్రాజెక్టును మాజీ మంత్రి జలగం ప్రసాద్ రావు బుధవారం పరిశీలించారు. సీతాగూడెం గ్రామ శివారులోని అలుగు తెగిన వెంగళ ప్రాజెక్టును పరిశీలించి ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు అధికంగా సాగు చేసుకునే ప్రాజెక్టు అలుగు తెగిపోవడం బాధాకరమన్నారు. పాలకులు రాజకీయాలకు అతీతంగా ఆలోచించి తెగిన అలుగును వెంటనే నిర్మించాలన్నారు. ఈ ప్రాంతంలో గిరిజన రైతులు పడుతున్న ఇబ్బందులను జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ నెల 17వ తేదీన కమిషన్ బాధ్యులు హుస్సేన్ నాయక్ వచ్చి తెగిన వెంగళరావు ప్రాజెక్టు, అశ్వరావుపేటలోని పెద్దవాగు ప్రాజెక్టులను పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీలకు అతీతంగా తెగిన ప్రాజెక్టుల నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దారా వెంకటేశ్వరరావు, సంగోడి రాఘవులు, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, సీనియర్ నాయకులు మేడ మోహన్ రావు, గాదె లింగయ్య, పాండ్ల అంజన్‌రావు, సిపిఐ మండల కార్యదర్శి బొర్ర కేశవులు, ఆయకట్టు రైతులు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అనాధ శరణాలయాన్ని తనిఖీ నిర్వహించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- వినాయకపురం, అశ్వరావుపేట మండలంలో ఉన్న అనాధ పిల్లల ఆశ్రమాన్ని బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి పిల్లలకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వలన సంరక్షణ కష్టంగ ఉండడం వలన వచ్చిన అనాధ పిల్లలకు ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగ తెలిపారు. న్యాయమూర్తి అనాధ శరణాలయం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. అనాధ శరణాలయంను సజావుగా నిర్వహించాలని అన్నారు. రిజిస్టర్స్ సరిగా ఉండకపోవడం ఆశ్రమం పరిసరాలు సౌచాలయాలు సరిగా లేకపోవడం పట్ల న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, ధనుష్కోటి పాల్గొన్నారు.

# ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్ చేసిన ఎస్ఐ

**అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు ఎస్సై రమణారెడ్డి**



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లుగా లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ రమణారెడ్డి తెలిపారు. ఎస్ఐ పూర్తి కథనం ప్రకారం లక్ష్మీదేవిపల్లి మండలం లోని అనిశెట్టిపల్లి గ్రామం లోని ముర్రేడు వాగు నుంచి అక్రమంగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు బుధవారం ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసినట్లుగా ఎస్సై తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ పై కేసు నమోదు చేసినట్లుగా పేర్కొన్నారు. మండలంలో అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా ముర్రేడు వాగు నుంచి ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ముర్రేడు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తే తనకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ రమణారెడ్డి తెలిపారు.

# ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిత్య అవసర సరుకుల పంపిణి



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దార నగేష్ ఆధ్వర్యంలో కొయ్యాడ రాజశేఖర్ సేవా దృక్పథంతో ముందుకు వచ్చితన కుమారుడు కొయ్యాడ రాహుల్, లక్ష్మి అరవింద దంపతుల వివాహం సందర్భంగా బుధవారం ఒక పేద కుటుంబానికి ఒక నెల నిత్య అవసర సరుకులు, టిక్కి బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు పట్టణ ప్రధాన కార్యదర్శి కొదుమూరి సురేష్, ఆర్గనైసింగ్ సెక్రటరీ గునిపాటి సుధాకర్, కోశాధికారి నరేంద్రుల రిషి కుమార్, చుంచుపల్లి మండల మహాసభ అధ్యక్షులు వారణాసి సురేష్, పల్లపోతు శ్రీనివాస్,కొయ్యాడ నగేష్, ఉప్పల శ్రీనివాస రావు, వల్లాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జీకే ఓసిపి బిసి అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీధర్‌కు సన్మానం



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలో బీసీ లేషన్ ఆఫీసర్‌గా ఎన్నికైన అవధూత శ్రీధర్ (ఎస్సీఈ అండ్ ఎం) కి జీకే ఓసిపి బిసి అసోసియేషన్ తరపున శాలువకప్పి సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం బీసీ లేజెన్ ఆఫీసర్లను అపాయింట్ చేసిన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలు జీకేఓసి మేనేజర్ మురళి, బీసీ సంఘం నాయకులు కాపు కృష్ణ, గోపు కుమారస్వామి, శ్రీనివాసమూర్తి, శ్రీనివాస్, ప్రభాకర్, విజయ్ కుమార్, మాదాసు రవీందర్, మాదాసు శ్రీనివాస్, రాజకుమార్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసును చేదించిన సుజాతనగర్ పోలీసులు

**ముగ్గురి నిందితుల రిమాండ్**

**రూ 7,లక్షల 19వేలు , అర తులం బంగారం, స్వాధీనం**



సుజాతనగర్ సూర్య(మేజర్ న్యూస్) ఈనెల 8.వ తేదీన సర్వారం గ్రామపంచాయతీ హలావత్ తండాలో ,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జర్పల కిషన్ ఇంటిలో తలుపులు, బీరువా పగలగొట్టి రూ.5, లక్షల 20,వేలు, అర తులం బంగారపు వస్తువులు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని సుజాతనగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా బుధవారం ఉదయం 07:30గంటలకు సుజాతనగర్ ఎస్సై ఎమ్.రమాదేవి తన సిబ్బందితో వేపలగడ్డ రైల్వే బ్రిడ్జి వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా పోలీసు వాహనంని చూసి పారిపోతుండగా అతనిని పట్టుకొని విచారించారు. అతను తన పేరు జరుపల నరేష్ అని చెప్పి తను తన సొంత బాబాయి అయిన జరుపులా కిషన్ వాళ్ళ ఇంట్లో వాళు హైదరాబాద్ వెళ్లడం చూసి ఎవరూ లేని సమయంలో జనవరి 7న తెల్లవారుజామున నాలుగు గంటలకు తలుపులు పగలగొట్టి బీరువాలో ఉన్న డబ్బులు, బంగారంతో పారిపోయి ఖమ్మం వెళ్లి అదే రోజు ఆ డబ్బులలో రూ 20,వేలు పెట్టి ఒక మొబైల్ ఫోన్ కొన్నానని తెలిపి,అదేవిధంగా తను గతంలో సుజాతనగర్ చంద్రుగొండ జూలూరుపాడు కొత్తగూడెం ఏరియాలలో ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి రాగి వైరును దొంగలించానని ఆ రాగి వైరును కొత్తగూడెంలోని బెల్లంకొండ ఈశ్వర్ రావు అనే స్క్రాప్ షాప్ వ్యక్తికి అమ్మానని ఒప్పుకున్నాడని ఎస్సై రమాదేవి తెలియజేశారు.అనంతరం సుజాతనగర్ ఎస్ఐ కొత్తగూడెంలోని బెల్లంకొండ ఈశ్వరరావును పట్టుకుని విచారించగా అతను నరేష్ దొంగలించి తెచ్చి ఇచ్చిన రాగి వైరును కొన్నానని ఒప్పుకుని అట్టి రాగి వైర్ ను అతను ఎక్కువ రేటుకు పాల్వంచలోని కొండాడా సత్యం అనే వ్యక్తి స్క్రాప్ షాప్ లో వేసేవాడని ఒప్పుకున్నాడు. అనంతరం సుజాతనగర్ ఎస్ఐ పాల్వంచ వెళ్లి నారాయణమ్మ ట్రేడర్స్ అనే స్క్రాప్ షాప్ లో కొంచాడ సత్యం అనే వ్యక్తిని పట్టుకుని విచారించగా అతను కూడా బెల్లంకొండ ఈశ్వరరావు నుండి నరేష్ దొంగలించి తెచ్చి ఇచ్చిన రాగి వైర్ ను ఈశ్వరరావు అమ్మగా కొన్నానని ఒప్పుకున్నాడని ఎస్సై తెలియజేశారు.ఈ ధర్యాప్తు అనంతరం డీఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు, ఈ సమావేశంలో కొత్తగూడెం డి.ఎస్.పి రెహమాన్, చుంచు పల్లి సిఐ ఆర్ .వెంకటేశ్వర్లు, సుజాతనగర్ ఎస్సై ఎమ్.రమాదేవి, సుజాతనగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను బావతో కలిసి హత్య చేసిన భార్య

**అనుమానాస్పద మృతిని ఛేదించిన పాల్వంచ పోలీసులు**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పాల్వంచ పట్టణ పరిధిలోని పేటచెరువు గ్రామంలో పుట్టల నరేష్ అనే వ్యక్తి అనుమానాస్పద మృతిని పాల్వంచ పట్టణ పోలీసులు హత్యగా కేసు నమోదు చేశారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం... పేటచెరువు గ్రామానికి చెందిన నరేష్ భార్య రజితల మధ్య గత కొంతకాలంగా వివాదం జరుగుతుంది. రజిత వరుసకు బావ అయిన గద్దల సాంబశివరావుతో కొంతకాలంగా అక్రమ సంబంధం ఏర్పడి కొనసాగుతున్న తరుణంలో విషయం తెలుసుకున్న భర్త నరేష్ హెచ్చరించడంతో వివాదం తీవ్రమైంది. ఈ నేపథ్యంలో మృతుడు నరేష్ బంధువుల ఇంటికి సారపాక వెళ్ళగా పథకం ప్రకారం అక్కడ సాంబశివరావు, అతని మిత్రుడు తాటి నరేష్ ద్వారా మద్యం సీసాలో ఇంజక్షన్ ద్వారా విషాన్ని కలిపి రేపు ఇంటికి వెళ్ళాక తాగమని చెప్పటంతో మరుసటి రోజు ఉదయం మధ్యాహ్నం సేవించాడు. దాంతో విపరీతమైన వాంతులు చేసుకుంటూ ఇబ్బంది పడుతుండగా ఆసుపత్రికి తీసుకువస్తుండగానే మధ్యలో నరేష్ మృతి చెందాడు. స్థానికులంతా సాధారణ మరణంగా భావించి శవాన్ని ఖననం చేశారు. ఈనెల 17వ తేదీన మృతుని కర్మ సందర్భంగా గ్రామ పెద్ద ప్రజా వెంకటేశ్వర్లు మృతుడు నరేష్ సేవించిన వాటిల్లో మిగిలిన మద్యాన్ని సేవించి తీవ్రమైన ఇబ్బందులు పడటంతో ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొంది తిరిగి వచ్చాడు. ఈ విషయంపై మృతుని తల్లి అనుమానంతో పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయగా పోలీసులు అనుమానాస్పద మృతిగా భావించి తిరిగి శవానికి రిపోర్టు మాత్రం చేయగా అది హత్యగా నిరూపితమైంది. దీంతో పోలీసులు భార్యపై అనుమానంతో విచారించగా భార్య రజిత తన బావ సాంబశివరావుతో ఉన్న అక్రమ సంబంధం తీసినట్లుగా మొత్తం వివరాలు తెలిశాయి. ఈ హత్యతో సంబంధం ఉన్న ముద్దాయిలను పోలీసులు అరెస్టు చేశారు.

# ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యం కల్పించాలి

**బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్**



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- ఎర్రటి ఎండలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించి వారి ప్రాణాలను కాపాడాలని బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లక్ష్మీదేవి పల్లి మండలం హేమచంద్రపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలి ప్రదేశాన్ని ఆయన బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువైతున్న సందర్భంగా అధికారులు ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. మార్చి నెలలోనే ఎండలో పనిచేసేందుకు కూలీలు ఇబ్బంది పడుతూ ఎండ దెబ్బకు గురవుతున్నారన్నారు. అదే ఏప్రిల్, మే నెలలో విపరీతమైన ఎండలు పెరిగే అవకాశం ఉన్నందున పరిస్థితులు మరింత దయనీయంగా మారే అవకాశ ఉండడంతో తక్షణమే రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాడ్ చేశారు . కూలీలకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన వేతనం కూలీగా రావడం లేదని, ప్రభుత్వం షెడ్యూల్ రేటును రూ. 300 లు క్యూబిక్? మీటర్ కి ఇచ్చే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. వేసవి కాలంలో ఉపాధి హామీ కూలీలకు అందాల్సిన అలివెన్సులు అందేలాగాచర్యలు చూసుకోవాలని అధికారులను కోరారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ కూలీలకు వేతనాలు పెంచారన్నారు.కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతి ఫలాలు ప్రజలకు చేరవేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ కూలీలకు నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలం చెందుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుమలాపురం సత్యనారాయణ,రావుల రాము,రమేష్, మీనా తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన సింగరేణి పాఠశాలల విద్యార్థులు

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నడపబడుతున్న 9 సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలల్లో విద్యా సంవత్సరం 2024 -25 లో యూనిఫైడ్ కౌన్సిల్ వారిచె గత జనవరి నెల 30వ తారీఖున నిర్వహించిన ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ లో అన్ని పాఠశాలల నుండి 533మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆ పరీక్షకు సంబంధించి ఫలితాలు ఈనెల 10వ తేదీన విడుదల చేశారు. అందులో సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల కొత్తగూడెం నుండి 114 విద్యార్థులు పాల్గొనగా వారిలో 20మంది గోల్డ్ మెడల్ సాధించారు. ముగ్గురు విద్యార్థులు క్యాష్ అవార్డు రూ 2 వేలు చొప్పున గెలుచుకున్నారు.మణుగూరు పాఠశాల నుండి 84 మంది విద్యార్థులు పాల్గొనగా 13 మంది గోల్డ్ మెడల్ సాధించారు. ఇల్లందు పాఠశాల నుండి 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. భూపాలపల్లి పాఠశాల నుండి 52 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గోదావరిఖని సెక్టర్ 3 పాఠశాల నుండి 70 మంది విద్యార్థులుపాల్గొన్నారు వారిలో 8 మంది గోల్డ్ మెడల్స్ సాధించారు. గోదావరిఖనిలోని సెక్టార్ 2పాఠశాల నుండి 34 మంది విద్యార్థులు పాల్గొన్నారు వారిలో 8 మంది గోల్డ్ మెడల్ సాధించారు.సిసిసి నస్పూర్ పాఠశాల నుండి 49 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో ఆరుగురు గోల్డ్ మెడల్ సాధించారు. మందమర్రి పాఠశాల నుండి 83 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే గొల్లేటి పాఠశాల నుండి 17 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఒక విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించారు.



ఈ ఒలంపియాడ్ కార్యక్రమాన్ని అన్ని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలల చీఫ్ కోఆర్డినేటర్ గా డి .ఫ్లుల్ సింగ్ సీనియర్ గణిత ఉపాధ్యాయుడు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఈ విద్యా సంవత్సరంలో రెండు ఒలంపియాడ్ నేషనల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎక్సమినేషన్, యూనిఫైడ్ ఇంటర్నేషనల్ మాథెమాటిక్స్ ఒలింపియాడ్ పరీక్షలలోసుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొని సమర్థవంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించిన అన్ని సింగరేణి పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, ఒలంపియాడ్ ఇన్చార్జి ఉపాధ్యాయులను. సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ కె సునీల్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఇది నిరంతరం ప్రతి పాఠశాలలో రాబోయే సంవత్సరాలలో కూడా కొనసాగుతుందని వివరించారు. దీనితోపాటు అన్ని పాఠశాలల విద్యార్థులలో మంచి క్రమశిక్షణతో కూడిన బోధన, అన్ని రకాల ప్రతిభా పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# వర్షపు నీటిని సంరక్షించుకోవాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -**హైదరాబాద్‌కు చెందిన వాటర్ ఎండ్ ల్యాండ్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో వర్షాధార ప్రాంతంలో నేల, నీటి సంరక్షణ పద్దతులపై రైతులకు శిక్షణ ఇచ్చారు. టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ లోని రైతు వేదికలో వలంతరి పరిశోధన సంస్థ ప్రతినిధి సుబ్బారావు మాట్లాడుతూ.. అధిక వర్షపాతం కురిశినపుడు వర్షపు నీటిని నీటి కుంటల ద్వారా సంరక్షించుకోవాలన్నారు. డ్రిప్ ఇరిగేషన్ నీటి కొరత ఉన్న ప్రదేశాలలోనే కాకుండా, ఎక్కువ నీరు ఉన్న నీటిని తగ్గించి డ్రిప్ ద్వారా ప్రవహించే నీటిని చెక్ డాం ద్వారా సంరక్షించుకోవాలన్నారు. కేవికె కో ఆర్డినేటర్ డా. లక్షిమినారాయణ మాట్లాడుతూ టేకులపల్లిలో భిన్న రకాల పంటలు పండించే ఆకాశవాయితో ఉందని ఇక పంట మార్పిడి చేసుకోవాలన్నారు. ఇల్లందు ఏడిఏ లాల్ చాంద్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి రైతు బోర్ పక్కన 20 మీటర్ల పొడవు, 20 మీటర్ల వెడల్పుతో నీటి గుంతను తీసుకొని నీటిని రీఛార్జి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వాలంతరి ఏఓ ఎస్ అన్నపూర్ణ, ఎంఏఓ ఎన్.అన్నపూర్ణ, ఏఈఓ లు పాల్గొన్నారు.

# ప్రగతి గ్రామ సమైక్య మహిళా దినోత్సవ వేడుకలు






ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు సెక్రటరీలకు ఘన సన్మానం

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్ ప్రగతి గ్రామ సమాఖ్య వివో పద్మ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ కే.టి స్కూల్ మేదర బస్తి కొత్తగూడెం వారి సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సింగరేణి గౌతమ్ పూర్ కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనిన, గైనకాలజిస్ట్ డాక్టర్ సాగరిక, మాతా శిశు ఆస్పటల్ రామవరం డిస్టిక్ మిషన కోఆర్డినేటర్ రూప పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సమానత్వం ఇంటి నుండే ప్రారంభం కావాలని, నిరంతరం మహిళను గౌరవించాలని ఇంట్లో మగ పిల్లలను ఆడపిల్లలను సమానంగా చూడాలన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని, విద్యా, ఉపాధి, రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలని, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలన్నారు. మాజీ చైర్పర్సన్ సీతా లక్ష్మీ మాట్లాడుతూ భర్త కాపు కృష్ణ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి రావడం జరిగిందని అంతకుముందు టీచర్ గా పని చేశానని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పురుషులతో సమానంగా ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉన్నారన్నారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన మాట్లాడుతూ చదివే మహిళ సాధికారతకు ప్రధాన ఆధారమని అమ్మాయిలు చదువు ఆ కుటుంబానికి వెలుగునిస్తుందని తల్లిదండ్రులు తమ కుమార్తెకు పూర్తి స్వేచ్ఛనిస్తూ మంచి విద్యను అందించాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం డిస్టిక్ కోఆర్డినేటర్ రూప మాట్లాడుతూ ఈ సంక్షేమ శాఖలో ట్రాన్స్జెండర్ మహిళలు బాలికలు అందరికీ అండగా ఉంటుందని ఎవరైనా కష్టం వస్తే 181 కి కాల్ చేయవచ్చునని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేసారు. అనంతరం వందమంది మహిళలను, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పంచాయతీ మహిళ సెక్రటరీలను శ్వేత మండల సమైక్య సీసీలు చుంచుపల్లి మండల వివో ఏల కు బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవ కమిటీ సభ్యులు ఉమా, సుమ, లావణ్య, మల్లేశ్వరి, మహిళ సాదరిక సభ్యులు సాహితీ, ప్రియాంక, సీసీలు భాగ్యమ్మ, సత్యవతి, పంచాయితీల మహిళా సెక్రటరీలు జక్కంపూడి షర్మిల, అజ్మీరా ఇందిరా, దండబోయిన లలిత, బూదకూరి నర్మదా, బానోతు భూమిక, వివో ఏలు స్వర్ణ రేఖ, రేష్మా రోస్, రమ, జయ, జాల విజయ, కావ్య, మై మున్నీసా, స్వరూప, లక్ష్మి, యమునా, శ్రీలత, లావణ్య, సంకీర్తన, మహేశ్వరి, సరిత, అకౌంటెంట్ వింధ్య, ఎమ్మెస్ అధ్యక్షురాలు రాజకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ సిసిఎల్ ప్యానల్ అడ్వకేట్‌గా వెల్లంకి వెంకటేశ్వరరావు నియామకం





The Singareni Collieries Company Limited
(A Government Company)
(Regd. Off. Kothagudem – 507 101. TS)
LAW DEPARTMENT

Ref.No.CRP/LAW/(5–102/6)    Date: 12.03.2025 (11)

Sri.Vellanki Venkateswar Rao,
Q.NO.NC-27, Writer Basti,
6th Lane, Kothagudem Town,
Badradri Kothagudem Dist.,
Telangana.

Sub: Appointment as panel advocate of SCCL-Reg.

With reference to the above subject, it is informed that your good self is appointed as panel advocate for SCCL to look after the cases filed before the Hon'ble courts at Kothagudem pertains to SCCL. And other terms and conditions are embodied in the letter attached herewith.

Dy. Law Manager,
Corp. & KGM Region.

Encl: Appointment Letter dt.11.03.2025

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సిసిఎల్) దేశంలోని అతిపెద్ద కోల్ మైనింగ్ సంస్థల్లో ఒకటిగా, తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో కీలక భూమిక పోషిస్తోంది. వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తూ, రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తును అందిస్తున్న ఈ ప్రఖ్యాత సంస్థ నూతనంగా కొత్తగూడెం అండ్ కార్పొరేట్ ప్రాంతాలకు ప్యానల్ అడ్వకేట్‌గా వెల్లంకి వెంకటేశ్వరరావు ని నియమించడం గర్వకారణం.వెల్లంకి వెంకటేశ్వరరావు కొత్తగూడెం రామచంద్ర ఆర్ట్స్,సైన్స్ కాలేజ్‌లో డిగ్రీ పూర్తి చేసి, ఆంధ్రా యూనివర్సిటీ, విశాఖపట్నం లో న్యాయ విద్య అభ్యసించారు. 1992లో కొత్తగూడెం బార్ అసోసియేషన్‌లోఅడ్వకేట్‌గా నమోదు అయ్యారు. న్యాయ రంగంలో ఆయనకు విస్తృత అనుభవం ఉండటంతో, సింగరేణి సంస్థకు న్యాయ పరంగా విశిష్ట సేవలు అందించేందుకు ఈ నియామకం ఎంతో మైలురాయిగా నిలవనుంది.ఈ సందర్భంగా వెల్లంకి వెంకటేశ్వరరావు సింగరేణి సీ,ఎండి డాక్టర్ బలరాం నాయక్, సింగరేణి సమస్థ డైరెక్టర్స్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.వెల్లంకి వెంకటేశ్వరరావు నియామకాన్ని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హర్షం వ్యక్తం చేసారు. టీపీసీసీ సభ్యులు జేబీ శౌరి, సీనియర్ న్యాయవాదులు బాబురావు, విజయకుమార్, పురుషోత్తం, జీవికే మనోహర్, జీవీ ప్రసాద్, కె. పుల్లయ్య, గణేష్ బాబు, ఉదయ భాస్కర్, కోటం రాజు, బార్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, మనుబోతుల సత్యనారాయణ, పోసాని రాధాకృష్ణ, వీ.వి. సుధాకర్, వై.వి. రామారావు, నాగిరెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సింగరేణి పాఠశాలను సందర్శించిన ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి శ్రీనివాస్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి గుండా. శ్రీనివాస్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా చదువుతోపాటు ఆటపాటలలో రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాలలో చదివే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు. మధ్యాహ్న భోజన సిబ్బందితో సంభాషిస్తూ పిల్లలకు మంచి రుచికరమైన శుభ్రతతో కూడిన వంటలు వండి వడ్డించాలని ప్రతిరోజు నాణ్యమైన కూరగాయలు మంచి వంటనూనెలో వాటిలో కొత్తిమీర ఆకుకూరలు కూడా వేసి మంచి శుభ్రమైన వంటకాలు వండి వడ్డించాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ సాయి సుజాత, సీనియర్ ఉపాధ్యాయులు డి. ఫ్లుల్ సింగ్, పాల్గొన్నారు.

# అక్రమ రేషన్ బియ్యం స్థావరంపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

**లక్ష్మీదేవి పల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని హేమచంద్రపురం గ్రామ శివారులో నిర్మానుష ప్రాంతంలో ఒక రూములో అక్రమ రేషన్ బియ్యం నిల్వ ఉంచారన్న విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి 80 క్వింటాల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించినట్టు విశ్వసనీయ సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





# ప్రణయ్ ని హత్య చేసిన దుండగులకు శిక్షలు పడటం హర్షనీయం

**వెలిమిశెట్టి వీరన్న.**



**ఇల్లందు టౌన్ సూర్య (మేజర్ న్యూస్) –** కుల ఉన్మాద పరువు కోసం మిర్యాలగూడలో కులాంతర వివాహం చేసుకున్న ప్రణయ్ ని అతికిరాతంగా అమానవీయంగా హత్య చేసిన నిందితులకు ఉరి యావజ్జీవ శిక్ష విధిస్తూ నల్గొండ ఎస్సి ఎస్టి కేసుల విచారణ ప్రత్యేక న్యాయస్థానం వెలువరించిన తీర్పును జై భారత్ సామాజిక విప్లవ రణభేరి స్వాగతిస్తుందని జయభారత్ బీసీ పోరాట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలమి శెట్టి వీరన్న అన్నారు. బుధవారం సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ కులాంతర ప్రేమ జంటలపై కుల ఉన్మాదుల దాడుల్ని అరికట్టేందుకు ప్రత్యేక బృందాల్ని కేంద్రీకృత టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కుల పిచ్చితో దాడులకు పాల్పడే హత్యాకాండ కు తెగబడే ఉన్మాదుల్ని కఠిన శిక్షలతో పాటు ఆస్తుల జప్తు లాంటి కఠిన నిబంధనలతో కూడిన ప్రత్యేకమైన చట్టం రూపొందించాలని ఆయన తెలిపారు. కులాంతర ప్రేమ వివాహాలు చేసుకున్న ప్రేమ జంటలకు కూడా ప్రభుత్వం ప్రోత్సకాలను ప్రకటించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఐదు శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని, కులాంతర ప్రేమ వివాహాలు చేసుకున్న ప్రేమజంటలకు రక్షణకై తగు రక్షణతో కూడిన ప్రత్యేక వసతి గృహాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను జయభారత్ ఉద్యమం డిమాండ్ చేస్తుందన్నారు. కులాల గురించి మతాల గురించి పాఠశాలలో బోధించి అందరూ మనుషులందరూ సమానులే నని బోధించాలన్నారు. పరువు హత్యల గురించి ప్రేమ పెళ్లి గురించి జూనియర్ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక అంశాలుగా బోధించాలన్నారు.

# ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు




**కొత్తగూడెంటౌన్,సూర్య(మేజర్ న్యూస్) –** పట్టణపరిధిలోని బస్టాండ్ సెంటర్లో ఎంఎస్ఎఫ్ జిల్లా ఇంచార్జ్ దాసరి సారథి మాదిగ , తెన్నేటి పవన్ కుమార్ మాదిగ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాది కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ మాదిగ మాట్లాతుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం రాకముందే గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 పరీక్ష ఫలితాలను ప్రకటించడానికి నిలిపివేయాలి డిమాండ్ చేసారు. ఎస్సీ చట్టం వచ్చేంతవరకు ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాలు నిమకాలు చేయకూడదని, సీఎం రేవంత్ రెడ్డి నిండు శాసనసభలో మాదిగలకి ఇచ్చిన మాట నిలుపుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జి శీను మాదిగ, కిరణ్ చర్మకారుల సీనియర్ నాయకులు దాసరి సంజీవి మాదిగ, అక్రమ్ రాజేష్, అవినాష్ మాదిగ, బాబు మాదిగ, ఏ కుర్తి రాజు మాదిగ, గనమల లాల్, భూక్య సుశీల, లక్ష్మి, గోపి మాదిగ, ప్రొఫెసర్ తెన్నేటి పవన్ కుమార్ మాదిగ, పొన్నగంటి రాజు, మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన వనమా రాఘవ





**కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) –** కొత్తగూడెం పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ బుధవారం విస్తృతంగా పర్యటించారు. దీనిలో భాగంగా ఈ మధ్యకాలంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కూరపాటి రవీందర్ తండ్రి , కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోటిరెడ్డి భార్య, కూలి లైన్ కు చెందిన ఇడ్లీ బండి సత్యనారాయణ తల్లి మృతి చెందారని తెలిసి వారి కుటుంబాలను పరామర్శించి, ఓదార్చి, గుండె ధైర్యాన్ని ఇచ్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అలాగే ఈనాడు విలేఖరి కుమార్ తండ్రి చనిపోయిన విషయాన్ని తెలుసుకుని ఆయన ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వనమా రాఘవ వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు కాసుల వెంకట్,ఎం ఏ.రజాక్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, అంబుల వేణు, రుక్కుమేందర్ బండారి, వేముల ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, మాదా శ్రీరాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దూడల కిరణ్, జానీ, కరాటే శ్రీనివాస్, బొందుగుల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డీ.ఈ.ఈ.టీ లో విద్యార్థుల వివరాల నమోదుకు చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) –** డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీ.ఈ.ఈ.టీ) లో విద్యార్థుల వివరాల నమోదుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో డీ.ఈ.ఈ.టి యాప్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీ.ఈ.ఈ.టీ) ను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని, ఇందులో నమోదైతే విద్యార్థులకు ఉన్న నైపుణ్యాల అర్హత ప్రకారం ప్రైవేట్ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాల వివరాలు తెలుస్తాయని, నిరుద్యోగులకు పరిశ్రమలకు వారధిగా ఇది పనిచేస్తుందన్నారు. ఐ.టి.ఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఇతర ఉపాధి కోర్సులు చదివిన విద్యార్థులు డీ.ఈ.ఈ.టి లో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఉపాధి పొందే అవకాశాలు మెరుగు అవుతాయన్నారు. జిల్లాలో ఉన్న ఐటిఐ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాసైన విద్యార్థుల వివరాలను 15 రోజులలో డీ.ఈ.ఈ.టి లో నమోదయ్యే లా చూడాలని అన్నారు. ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలు , ఇతర ఉపాధి కోర్సుల కళాశాలలో, ఎంబీఏ కాలేజి విద్యార్థులు కూడా నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రైవేట్ రంగంలోనే కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే నోటిఫికేషన్ లో అర్హత కలిగిన ఉద్యోగాల వివరాలు కూడా విద్యార్థులకు చేరవేసేందుకు డీ.ఈ.ఈ.టీ ఉపయోగపడుతుందన్నారు. ఈ సమావేశంలో ఏపీవో డేవిడ్ రాజు,, పరిశ్రమల శాఖ తిరుపతయ్య జనరల్ మేనేజర్, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, డిటిసిపిఓ సత్యనారాయణ, ఆర్టిఓ వెంకటరమణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల బలమైన గొంతు అద్దంకి దయాకర్

**తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన కృషి మరువలేనిది...**

**జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి**



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అద్దంకి దయాకర్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం ద్వారా అణగారిన వర్గాల సమస్యలపై పోరాడడానికి బలమైన గొంతు శాసనమండలిలో అడుగుపెట్టనున్నదని జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను ఎస్సీ కోట నుండి ఎమ్మెల్సీగా అద్దంకి దయాకర్ పేరును కాంగ్రెస్ పార్టీ ప్రకటించడం, సోమవారం ఆయన అసెంబ్లీలో నామినేషన్ వేసిన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జాతీయ మాల మహానాడు కమిటీ జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ వెళ్ళి అద్దంకి దయాకర్ ను కలిసి అభినందించి తిరిగి వచ్చిన అనంతరం జిల్లా కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ మేరకు బుధవారం కొత్తగూడెంలో జాతీయ మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాము అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రమణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసుకుని ఒకరికొకరు తినిపించుకొని అభినందనలు తెలుపుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అద్దంకి దయాకర్ పేరును ప్రకటించడం అభినందనీయమని అన్నారు. దశాబ్దాలపాటు అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర కలిగి ఉన్న అద్దంకి దయాకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటం మరువలేనిదని అన్నారు. నిరంతరం అణగారిన వర్గాల సమస్యలపై పోరాడి తత్వం కలిగిన అద్దంకి దయాకర్ నియామకం ద్వారా అణగారిన వర్గాల బలమైన గొంతు చట్టసభల్లో అడుగుపెట్టనున్నదనే చర్చ అణగారిన వర్గాల్లో వ్యక్తమవుతున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విధేయతకు మారుపేరుగా నిలిచిన అద్దంకి దయాకర్ ను నియమించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, నాయకులు జెట్టి మోహన్, జంజర్ల కృష్ణ ( జె కే ), మాజీ ఎంపీటీసీ కేడెం రాము, కాటం ఈశ్వరయ్య, బట్టు శ్రీను, గడ్డం కృష్ణ, రామకృష్ణ, గునిగంటి కనకయ్య, వట్టి నారాయణ, బల్లెం జయరాజు, పురుషోత్తం, చుంచుపల్లి మండల అధ్యక్షులు తోకల పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23న ప్రకృతి- ఆరోగ్య మహాసభ

**ఎస్పీ ని ఆహ్వానించిన ఆరోగ్య మిత్రులు**




**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్న్యూస్) –** ఈనెల 23వ తేదీన కొత్తగూడెంలో జరిగే ప్రకృతి 'ఆరోగ్య- మహాసభలకు' హాజరుకావాలని ఆరోగ్య మిత్రులు ఎస్పీని కోరారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో, ఎస్పీ బి రోహిత్ రాజు ఐ.పీ.ఎస్. ని, కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమం సభ్యులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 23వ తేదీ, ఆదివారం ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో, ప్రకృతి ఆరోగ్య మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలలో శారీరక ఆరోగ్యం- మానసిక ఆరోగ్యం సామాజిక ఆరోగ్యం, ల తో పాటు ప్రకృతి పర్యావరణ పరిరక్షణపై ప్రముఖ ప్రకృతి కవి డా. జి. జయరాజు, ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్, డా. ప్రత్యూష సుబ్బారావు, జాతీయ బాలోత్సవ్ కన్వీనర్ డా. వాసిరెడ్డి రమేష్ బాబు, జాతీయ జలసాధన సమితి అధ్యక్షుడు, నల్లగొండలో సహజ అడవి సృష్టికర్త, దుశర్ల సత్యనారాయణ లు పాల్గొని ప్రసంగిస్తారని నిర్వాహకులు తెలిపారు. మీరు కూడా ఈ సభలలో పాల్గొని సందేశం అందించాల్సిందిగా నిర్వాహకులు ఎస్పీ ని కోరారు. ఎస్పీ స్పందిస్తూ అన్ని రకాల ఆరోగ్యానికి సంబంధించిన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందియమన్నారు. అవకాశం ఉన్న వారందరూ ఈ సభలకు హాజరై వివిధ రకాల ఆరోగ్యాలపై అవగాహనను పెంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఎస్పీ ని కలిసిన సభ వారిలో కొత్తగూడెం మున్సిపల్ గ్రీన్ అంబాసిడర్ మొక్కల వెంకటయ్య, కో-ఆర్డినేటర్ జి. సుగుణారావు, బంగారి శంకర్ లు ఉన్నారు.

# స్వర్గీయ డేరంగుల సాయి జ్ఞాపకార్థం భోజన ప్యాకెట్లు అందజేత



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** ఇటీవల ఒక రోడ్డు ప్రమాదంలో అసువులు బాసిన డేరంగుల సాయి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ఆహార ప్యాకెట్లను అందజేశారు. తన కుమారుని ఆకస్మిక మృతిని జీర్ణించుకోలేక పుట్టెడు దుఃఖంతో మనో వ్యధకు గురిఅయిన తండ్రి డేరంగుల పోషం సాయి పేర ఇల్లందు పట్టణంలోని నిరుపేద కుటుంబాలకు, ప్రభుత్వ వైద్యశాల లోని రోగులకు ఆహార ప్యాకెట్లను అందజేశారు. ఈ అన్నదానం దివంగత కుమారుడి ఆత్మకు శాంతి కలిగేలా చేకూరాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో డేరంగుల బబ్లు,గడ్డం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మూడో రోజు నిరసన దీక్షలు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఎస్సి వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు వివిధ పోటీ పరీక్ష ఫలితాలు నిలిపివేయాలని మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఖమ్మం అర్బన్ తాసిల్దార్ ఆఫీస్ ముందు నిరాహార దీక్షలు 3 వ రోజుకు చేరుకున్నాయి.ఎస్సీ వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు. గ్రూప్ 1 గ్రూప్ 2. గ్రూప్ 3. తో పాటు ఏ ఒక్క ఉద్యోగ నియామకాలను భర్తీ చేయరాదని డిమాండ్ చేశారు ఈ దీక్షలో ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ,తూరు గంటి రాము మాదిగ ఖమ్మం పట్టణ అధ్యక్షులు. బాకీ శ్రీను మాదిగ ఎమ్మార్పీఎస్ ఖమ్మం పట్టణ అధ్యక్షులు,ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి నాయకులు దుడ్డేల సైదులు మాదిగ గుంజులూరి వెంకటేశ్వర్లు మాదిగ, గుర్రం వీరన్న కత్తులు శ్రీను మాదిగ, మంద వెంకటేశ్వర్లు మాదిగ, మేకల రామారావు మాదిగ. తంబర్ల వెంకటరమణ మాదిగ, చాట్ల సాయి మాదిగ, అంజి. లోకేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మెరకి భారత్ విభూషన్ అవార్డు




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఉద్యమ ధూంధాం గాన కోకిల అవార్డు గ్రహీత బొమ్మెర ముత్యం కి భారత్ విభూషణ్ అవార్డు 2005 దక్కింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డు వారు నిర్వహించిన కార్యక్రమానికి ముత్యం ఆలకించిన పాటలకి భారత్ విభూషన్ అవార్డు దక్కిందని అవార్డు ను ఆదివారం హైదరాబాదులో ఉన్న రవీంద్రభారతిలో అందజేసినట్లు తెలిపారు బొమ్మెర ముత్యం కి అవార్డు రావడం పట్ల జిల్లాలోని పలువురు కళాకారులు, గాయకులు అభినందించారు. మారుమూల ప్రాంతంలో మామిడి గుండాలలో బొమ్మెర పెద్ద తిరుపతయ్య, నరసమ్మల కు జన్మించిన ముత్యం ఇంత స్థాయికి ఎదగడం పట్ల పలువురు అభినందించారు.

## జుజ్జలరావుపేట పాఠశాల పై సంతృప్తి వ్యక్తం...





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
మండలంలోని జుజ్జులరావుపేట ప్రాథమిక ఉన్నత పాఠశాల లో తనిఖీల్లో భాగంగా జిల్లా మోనిటరింగ్ అకాడమిక్ అధికారి రవికుమార్ బుధవారం నాడు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, జుజ్జులరావుపేట నందు రెండో తరగతి విద్యార్థులకు ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి సర్వేలో భాగంగా జరుగుతున్న ఆంగ్ల పరీక్ష జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఇంగ్లీషు భాషలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాలలో నిర్వహించబడుతున్న వివిధ రికార్డులను రిజిస్టర్లను పరిశీలించారు.పాఠశాల నిర్వహణ పరిశుభ్రత విద్యార్థుల క్రమశిక్షణ చక్కగా నిర్వహిస్తున్నందుకు ప్రధానోపాధ్యాయులను సిబ్బందిని అభినందించారు. ప్రధానోపాధ్యాయులు బి. నరసింహారావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మాదిగలను మోసగిస్తే కాంగ్రెస్ ఖతమే:-ఏపూరి



**వైరా టౌన్ (సూర్య న్యూస్):-**
ఏబిసిడి ప్రకారం ఉద్యోగాలు నింపకుండా గ్రూపు1, గ్రూప్ 2, గ్రూప్3 ,ఉద్యోగాలను మాలలకు కట్టబెట్టాలని చూస్తే కాంగ్రెస్ను భూస్థాపితం చేసే శక్తి మాదిగలకు ఉందని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరావు మాదిగ హెచ్చరించారు. బుధవా రంవైరా నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ రిలే నిరాహార దీక్షలుప్రారంభించారుగ్రూప్ వన్ ఉద్యోగాలు 500 ఉంటే మాదిగలకు 55 నుండి 60 ఉద్యోగాలు రావాల్సి ఉన్నది మరియు ఏబిసిడి లేకపోవడం వల్ల మొత్తం ఉద్యోగాలు మాలలకిపోయే అవకాశం ఉంది.ముఖ్యమంత్రి గతంలో అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి ఏబిసిడి వర్గీకరణ జరిగిన తర్వాతనే ఈ ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వైఖరిని నిరసిస్తూ జరిపే పోరాటంలో తన పదవిని పోగొట్టుకోవటం ఖచ్చితమని హెచ్చరించారు.మాలల ఒత్తిడికి తలోగ్గి మాదిగలకు రావాల్సిన ఉద్యోగాలను మాలలకు కట్టబెడితే,తెలంగాణ రాష్ట్రానికి చివరి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవుతాడు మాదిగలు ఎటువంటిత్యాగానికైనా ఎలాంటి పోరాటానికైనా సిద్ధమేనని డిమాండ్ చేశారు ఏబిసిడి వర్గీకరణ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తారని హామీ ఇచ్చే అంతవరకు. పోరాటాలు జరుగుతాయని రేవంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రిలే నిరాహార దీక్షలో కోటా కోటి మాదిగ కారుమంచి వెంకన్న కంచర్ల వెంకటేశ్వర్లు మాగంటి బాబురావు తేలూరి పుల్లారావు పమ్మి తిరుమలరావు నల్లగట్ల బాబు పూర్ణకంటి రామారావు ఇండ్ల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన ఇంటి పన్నుల భారం తగ్గించాలి

**-కెరళ తరహాలో ఉపాధి హామీ పథకం అమలు చేయాలి**
**-ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయాలి**
**-డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలి**
**-రేషన్ కార్డులు, పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి**
**-జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలకు యన్.యస్.పి క్వార్టర్స్ స్థలాన్ని కేటాయించాలి**
**-వైరాలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలి**
**-సిపిఐ(ఎం) ఆద్వర్యంలో వందల సంఖ్యలో ప్రజలు మున్సిపాలిటీ వద్ద మహా ధర్నా**



**వైరాసూర్యమేజర్ న్యూస్:ః-**
సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల స్థానిక సమస్యలను పరిష్కరించాలని ఎర్రదండు పోరుబాట పట్టారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గత 20 రోజుల నుండి మున్సిపాలిటీ పరిధిలో చేసిన సర్వేలో ప్రజలు తెలిపిన పలు రకాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వైరా మున్సిపాలిటీ వద్ద వందల సంఖ్యలో ప్రజలు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో బారీగా పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలని, ఇందిరమ్మ కాలనీ వద్ద వాగుకు కరకట్ట నిర్మాణం చేపట్టాలని, పల్లిపాడు డబల్ బెడ్రూమ్ ఇండ్ల వద్ద, గంధం టవర్స్ వద్ద శాశ్వత సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని, సత్రం బజార్ రోడ్డు డ్రైనేజీ పునః నిర్మించాలని, కెరళ తరహాలో పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం అమలు చేయాలని, ఉపాధి హామీతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని, కరెంటు లైన్లకు మిడిల్ పోల్స్ ఏర్పాటు చేయాలని, పెండింగులో ఉన్న రేషన్ కార్డులు, వితంతు, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు మంజూరు చేయాలని, ప్రధానమైన డ్రైనేజీలను, అంతర్గత రోడ్లు నిర్మించాలని, ,సోమవరంలో స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని, గండగలపాడులో శ్మశాన వాటికను నిర్మించాలని, జర్నలిస్టులకు యన్.యస్.పి క్వార్టర్స్ స్థలాన్ని కేటాయించాలని, వైరాలో ప్రెస్ క్లబ్ ఎర్పాటు చేయాలని, నివాస గృహాలు అన్నింటినీ అన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రారంభించిన అభివృద్ధి పనులన్నింటినీ వేగంగా పూర్తి చేయాలని, కోతులు, కుక్కల బెడదను నివారించాలని, కాల్చాలి స్థలాల్లో పిచ్చి మొక్కలు తొలగించి పారిశుద్ధ్యం మెరుగు పరచాలని డిమాండ్ చేస్తూ మున్సిపాలిటీ కమిషనర్ వేణుకు వినతి పత్రాన్ని అందజేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి భారీ ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం కమీషనర్ వేణు మాట్లాడుతూ తన పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తానని, మిగిలిన సమస్యలను పై అదికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, కొండబొయన నాగేశ్వరావు, దిగ్గి కృష్ణ, మచ్చ మణి, తోట నాగేశ్వరావు, చెరుకుమల్లి కుటుంబరావు, దొంతెబొయిన నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు, తూము సుధాకర్, బొంతు సమత, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, హరి వెంకటే శ్వరరావు, గుడిమెట్ల మోహన్ రావు, పైడిపల్లి సాంబశివరావు, రాచభంటి భత్తిరన్న, అనుమోలు రామారావు, తోట కృష్ణవేణి, కామినేని రవి, మల్లెంపాటి రామారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, అమరనేని కృష్ణ, మల్లేంపాటి ప్రసాదరావు, సంక్రాంతి పురుషోత్తం, కంసాని మల్లికాంబ, ఒర్సు సీతారాములు, యనమద్ది రామకృష్ణ పాల్గొన్నారు.

# ఇదేనా ప్రజాపాలన...

## -మాజీ సర్పంచ్ లు ముందస్తు అరెస్ట్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
బిల్లులు అడిగినందుకు అరెస్టు చేయటమేనా ప్రజాపాలన అంటే అని నేలకొండపల్లి మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు గందు సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ముట్టడి సందర్భంగా స్థానిక పోలీసులు తాజా మాజీ సర్పంచ్లను ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మాజీ సర్పంచ్లకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలు ఇస్తే తామేందుకు ఆందోళన చేస్తామని అన్నారు. ప్రభుత్వం కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు.అక్రమ అరెస్టతో ఉద్యమాలను అణచలేరని తెలుసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మారాలని సూచించారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ ఎంపీటీసీ అనగాని నరసింహారావు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన దళిత బిడ్డలు

## – చేపల సొసైటీలో మాకు సభ్యత్వం కల్పించండి కలెక్టర్ సారూ –?

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మార్చి 12 :**



మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన ఊర చెరువు చేపల సొసైటీ లో మాకు సభ్యత్వం కల్పించే విధంగా న్యాయం చేయాలని దళిత బిడ్డలు బుదవారం రోడ్డు ఎక్కారు అనంతరం దళిత గ్రామ నాయకులు మాట్లాడుతూ ఈ చేపల సొసైటీలో ఎప్పటి నుండో మాకు కూడా సభ్యత్వం చేర్పించాలని ఎంతో మందిని ఆశ్రయించడం వరకు జరిగిందని దానికి అనుగుణంగా ఈ క్షణం వరకు కూడా మాకు ఎటువంటి న్యాయం చేసిన వారు ఎవరు లేరని వారు వాపోయారు అంతే కాకుండా ఇదే తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన కొంత మందికి ఈ ఊర చెరువు చేపల సొసైటీలో సభ్యత్వాలు ఉన్నాయని ఇట్టి సభ్యత్వాలు ఉన్నవారు గతంలోనే మరణించారని అట్టి వారి పేర్లు మీద వారి భార్యలు వారి కుమారులు ఈ సొసైటీలో ఉంటున్నారని వారు వాపోయారు వెంటనే వారిని తొలగించి మరో కొత్త సభ్యులను ఎన్నుకొని వారితో పాటు మాకు కూడా ఈ చేపల సొసైటీలో న్యాయం చేస్తారని వారు తెలిపారు అంతే కాకుండా ఇదే చేపల సొసైటీలో మాకు న్యాయం జరుగునట్లుగా ఉంటే జిల్లా కలెక్టర్ ను తప్పకుండా ఇట్టి విషయంపై ఆశ్రయిస్తామని గ్రామ దళిత నాయకులు అంటున్నారు అందులో భాగంగా ఈ ఊర చెరువులో ఎవరు చాపలు పట్టినా కూడా మా గ్రామ ప్రజలకు ముందు చేపలను పంపిణీ చేయాలని అలా పంపిణీ చేయకపోతే అట్టి చాపల లారీలను సైతం అడ్డుకుంటామని వారు తెలిపారు చేపలు పట్టేవారు అర్ధరాత్రి పూట వచ్చి చేపల్ని పట్టి గ్రామంలో ఇవ్వకుండా బయట వారికి విక్రయిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఊరు చెరువులో మాకు చేపల సొసైటీలో సభ్యత్వం ఇవ్వకపోతే ప్రతి ఒక్కరూ కూడా రోడ్డెక్కి దర్నాలు చేపడతామని గ్రామ దళిత నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ దళిత నాయకులు మోదుగు అబ్రహాము దిరిసినపు పుల్లయ్య మోదుగు తిరుపతయ్య మోదుగు ఏసురత్నం మోదుగు అనమయ్య కటుకూరి వెంకటేష్ అరిగెల యోహాను మోదుగు పుల్లయ్య మోదుగు బూసి మోదుగు సుదర్శనం మోదుగు వసంతరావు మోదుగు కృప మోదుగు సునందం గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు రైతులకు ఉచిత పంచదార పంపిణీ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మధుకాన్ చక్కెర కర్మాగారం పరిధిలోని చెరుకు రైతులకు ఉచిత పంచాదర పంపిణీ కార్యక్రమం ను ఫ్యాక్టరీ యం.డీ.నామ కృష్ణయ్య చేతుల మీదుగా ప్రారంభించారు.బుధవారం రాజేశ్వరపురం లోని ఫ్యాక్టరీలో రైతులకు ఉచిత పంచదార పంపిణీ చేశారు. ఫ్యాక్టరీ కి చెరుకు సరఫరా చేసే రైతులకు టన్ను కు 250 గ్రాముల చొప్పున ఉచితంగా పంచదార అందిస్తామని ఇచ్చిన హామీ ని మేరకు రైతులకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...చెరుకు రైతుల ప్రయోజనాల కోసం యాజమాన్యం ఈ కార్యక్రమం ను ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు అధిక విస్తీరణంలో చెరుకు సాగు చేయాలని సూచించారు.రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కోటయ్య, డీజీయం అప్పారావు.చెన్నారం సోసైటీ మాజీ చైర్మన్ చింతనిప్పు సెదులు,రైతు ప్రతినిదులు భద్రయ్య,గోపాలరావు, మంకెన వెంకటేశ్వరరావు, తాళ్లూరి రవి,ఇంటూరి అశోక్,జటంగి వెంకన్న, భువనగిరి కిరణ్,దండా రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బానోతు మాలతికి నివాళులు అర్పించిన అవునురి మధు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**




.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ సీనియర్ నాయకురాలు బానోతు మాలతి అనారోగ్యంతో మృతి చెందింది.విషయం తెలుసుకున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి. మధు,కార్యవర్గ సభ్యులు ఎస్.వెంకటేశ్వరరావు పి ఓ డబ్ల్యు జాతీయ నాయకులు ఝాన్సీ అక్క.ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాసరావు మాలతికి బుదవారం నిర్వహించిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు .ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వైరా సబ్ డివిజన్ కార్యదర్శి షేక్ ఖాసిం అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ మాలతి,అకాల మరణం విప్లవ సాంస్కృతిక ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. తనకు ఊహ వచ్చినప్పటి నుండి ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పనిచేసిందని, రామ నరసయ్య నగర్ గ్రామంలో పార్టీని అంటూ పెట్టుకొని చివరి వరకు తన తో పాటు తన కుటుంబం మొత్తంగా పార్టీ లోనే ఉంటు అనేక ప్రజా ఉద్యమాలు, మహిళా ఉద్యమాలలో చురుకుగా పాల్గొని డప్పు కళాకారునిగా అనేక ప్రదర్శనలు చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ఆమెకు సంభందించిన సందేశాన్ని పంపినట్లు తెలిపారు. చిన్నప్పటినుండి చురుకుగా వున్న మాలతి పార్టీ నిర్వహించిన ప్రతి కార్యక్రమాల్లో పాల్గొనేధని తన పెళ్లి కూడా పార్టీ పద్ధతులు నిర్వహించడం జరిగిందని గుర్తు చేస్తూ మరణం పట్ల విచారణ వ్యక్తం చేస్తూ సంతాపం తెలియజేశారు బంధుమిత్రులకు సానుభూతి వ్యక్తం చేశారు. బుదవారం నిర్వహించిన దానసంస్కరణల కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు హాజరైనారు.అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు నాగన్న, లక్ష్మక్క సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి ఎం రాజేంద్రప్రసాద్, జిల్లా నాయకులకు విప్లవ కుమార్,ఎం గిరి, కోలా లక్ష్మీనారాయణ మాస్ లైన్ జిల్లా నాయకులు అర్జున్ రావు లాల్మియా ఎస్ డి ఎల్ సి నాయకులు ఆంగోత్ భాష. పఠాన్ ఖాసింఖాన్. భూక్య శంకర్. గుగులోత్.బాబు బంటు లచ్చన్న.తదితరులు పాల్గొన్నారు

# ఆ తల్లి"కుసుమ"గొప్ప దైవజనురాలు..ఈ లోకము నుండి ఆ పరలోకంలోకి....

## –కుసుమ,,స్వగృహంలో ఘనంగా దశదిన కార్యక్రమం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి కారేపల్లి మార్చి12)మండలంలోని మాదారం గ్రామంలో మండల ప్రముఖ పాస్టర్ తన్నీరు మసూదన్ రావు తల్లి ఇట్టీవల స్వర్గస్తులైన్నారు.బుధవారం దశదిన కార్యక్రమాలను మేకమైన దైవ జనులు అనేకమైన ప్రాంతాల నుంచి మా మధ్యలో కొచ్చి 42 సంవత్సరాలు సేవా భారం కలిగిన గొప్ప దైవ జనురాలు అనేకులు సాక్ష్యం చెప్పారు.ఇలాంటి అమ్మ మనకి దొరకటం కష్టం ఇలాంటి దైవ జనురాలు చూసి మనం ముందుకు నడవాలి.ఆ ప్రేమ ఆ పలకరింపు అందరికీ భోజనాలు పెడుతూ అందరి ప్రేమ అనుభవాలను పొందుకున్న తల్లి ఇలాంటి తల్లి లేకపోవడం అందరికీలోటే కానీ ఆ తల్లి పరలోకంలో దేవుని రాజ్యంలో వారసురాలుగా ఉన్నది.మనమందరం ఎదో ఒక రోజున పరలోకంలో కలుసుకుంటాము.

ఆ కుటుంబాన్ని ఓదార్చి అనేకమైన ప్రాంతాల నుంచి దైవ జనులు ప్రార్ధనలు చేశారు. బంధువ ులు స్నేహితులు అనేకులు వచ్చి ఆ కుటుంబాన్ని ఓదార్చాలి.ముఖ్యంగా అధ్యక్ష వహించిన రాజపుత్ ఆధ్వర్యంలో జరిగింది.ముఖ్య ప్రసంగికులు ఏఎంకే ప్రసాద్ చౌదరి హైదరాబాద్ జంక్షన్ ప్రేమ్ సాగర్ డేవిడ్ లాజరస్ నాయక్ అనేకమైన సేవకులు పాల్గొన్నారు.కుటుంబ సభ్యులు పురుషోత్తం చౌదరి కుమారుడు మధుసూదన్ రావు శ్రీలత క్రాంతి కుమార్ అనిల్ కుమార్ వెంకటేశ్వరరావు వసంత సుప్రియ కార్తీక్ మనవడు మనవరాలు శ్రీనివాసరావు కరుణ అజయ్ పాల్ అభిషేక్ బంధువులు స్నేహితులు శ్రేయోభిలాషు అందరు పాల్గొని సమాధి కార్యక్రమంలో పూలమాలలతో సత్కరించారు.ఎంతో ఘనంగా జరిగింది.ఎంతో ధన్యురాలు ఆ దైవజనురాలు కుసుమా జ్ఞాపకాలను ఎవరు మరచి పోలేరు.ఆమె ఎంతో మందికి మాదిరిగా ఉండి అనేకులని ప్రభువులోకి నడిపించిన గొప్ప దైవ జనురాలు ఆమె మహాత్మాకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడి దగ్గరలో సుఖంగా ఉండాలని ప్రార్ధన చేస్తున్నాము.

# ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూప్ 1,2,3 ఫలితాలను నిలిపి వేయాలి

## – తిరుమలాయపాలెం ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గోవింద సురేష్ మాదిగ

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**





ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఫరీక్షా ఫలితాలను నిలిపివేయాలని తిరుమలాయపాలెం ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గోవింద సురేష్ మాదిగ డిమాండ్ చేశారు. ప్రతీ ఉద్యోగ నోటిఫికేషన్‌కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టానికి రూపకల్పన చేయాలని అన్నారు. అప్పటి వరకు ఎటువంటి నియమాకులు చేపట్టొదని, అలా కాకుండా ముందుకు వెళితే కాంగ్రెస్ పార్టీ రాజకీయ మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. గ్రూప్ 1, 2, 3 ఫరీక్షా ఫలితాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్, ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ముఖ్య అతిథిగా హాజరై చింతిరాల నాగభూషణం మాదిగ మాట్లాడుతూ గత నోటిఫికేషన్లకు వర్గీకరణ వర్తింపజేస్తామని ఆగస్టు 1న అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1, 2, 3, హెచ్‌డబ్యూఓ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్స్ మొదలగు అన్ని ఉద్యోగ ఫలితాలను నిలిపి వేయాలన్నారు.మూడవ రోజు జరిగే దీక్షలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు గంట కృష్ణ గుగ్గిళ్ళ అశోక్ స్వరో నాయకులు మరియు రజక సంఘం మండల నాయకులు సిద్దుల వెంకన్న వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు కొత్త బాలాజీరావు గారు సంఘీభావం తెలుపడం జరిగినది. ఈ కార్యక్రమంలోగొర్రెపాటి దర్గయ్య కన్నెగంటి నాగయ్య వశపొంగు మల్లయ్య జీడి మధు పడిశాల వెంకటేష్ కారుపాటి వెంకయ్య నందిపాటి అంజయ్య గొర్రెపాటి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకై

## -రెండో రోజుకి చేరిన రిలే నిరాహార దీక్షలు





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

నిండు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ నేలకొండపల్లి మండల కేంద్రంలో రెండో రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి దీక్షలు కూర్చున్న ఎమ్మార్పీఎస్ నాచేపల్లి గ్రామ కమిటీ సభ్యులకు బిజెపి జిల్లా కార్యదర్శి నున్న రవి దండలు వేసి నిరాహార దీక్ష ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో సాధించిన విజయాన్ని ఎస్సీలు ఏబిసి డిలుగా వర్గీకరించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విధంగా ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేసి 59 కులాలకు ఉపయోగకరంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా నాయకులు తోళ్ల. వెంకన్న,మండల ఇంచార్జ్ తోళ్ల సురేష్, కట్టెకోల వెంకటేశ్వర్లు, విహెచ్పిఎస్ జిల్లా నాయకులు,ఎమ్మార్పీఎస్ నాచేపల్లి గ్రామ కమిటీ సభ్యులు,గ్రామ అధ్యక్షులు రాయబారపు మహేష్,మాజీ ఎంపీటీసీకలపోంగు బాబురావు, ఇసాక్ కాలపొంగు వీరబాబు, యాతాకుల శ్రీనాథ్, రాయబారపు అబ్రహం,చామలేటి నరేందర్,గుండెపొంగు శ్రీకాంత్, వడ్లమూడి చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

---

## జిల్లాలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ జన సమితి డిమాండ్



**పాల్వంచ,సూర్య మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జన సమితి పార్టీ జిల్లా కమిటీ సమావేశం పాల్వంచ పట్టణంలో కొమరం భీం హాల్లో బుధవారం జరిగింది. బరగడ దేవదానం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం పాల్గొని మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నప్పటికీ స్థానిక కంపెనీలలో స్థాని కులకు 80 శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. జిల్లాలో సీతారామ ప్రాజెక్టు ఉన్నప్పటికీ కొత్తగూడెం జిల్లాకి చుక్కనీరు కూడా పారటం లేదని, సాగు, తాగునీరు అందించాలని తెలంగాణ ఉద్యమ కారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పింఛన్ ఇచ్చి గుర్తింపు కార్డు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని ఎన్నికల హామీని నెరవేం ్చాలని కోరారు. తెలంగాణ ఉద్యమ రథసారథి, ప్రజల వెలుగు జ్యోతి ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం కి విద్యా శాఖ మంత్రి ఇచ్చి గౌరవించాలని, ఇందిరమ్మ ఇళ్లు ని యోజకవర్గానికి 3500 ఇండ్ల నిజమైన పేదలకు ఇవా ్వలని, కేటీపీఎస్ కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయ ాలని, బిపిటిఎస్ భూనిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాల న్నారు. పినపాక నియోజకవర్గం లో పారిశ్రామిక ప్రాంత ంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో సారపాక నుండి ఎటునాగారం వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మించా లని సింగరేణి లో అండర్ గ్రౌండ్ మైన్స్ ఏర్పాటు చేయా లని సింగరేణి కాంటాక్ట్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర నాయ కులు ఎస్కే నభి సాహెబ్ ,లాయర్ కే .ఆంజనేయులు , జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్కే రావూఫ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సురకంటి ప్రభాకర్ రెడ్డి, మూల నాగిరెడ్డి, పాల్వంచ మండల అధ్యక్షులు బుడగం నాగేశ్వరరావు, పాల్వంచ పట్టణ అధ్యక్షులు కార్యదర్శి ఎస్ డి టి హుస్సేన్, అన్నం శ్రీనివాస్, పినపాక మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## భీమ్ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

### - జ్ఞానం కోసం దీక్ష

### -పూజ గదితో పాటు పుస్తకల గదిని నిర్మించుకోవాలి



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** ుమలాయపాలెం మండల కేంద్ర ంలో స్వేరో జిల్లా కోశాధికారి వివి రమన్ సంయుక్త కార్యదర్శి అయి లపొంగ వెంకన్న జిల్లా నాయక ులు చీమ భూపాలం ఆధ్వర్యంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ఏపిఎం కొట్టే వెంకటేశ్వర్లు భీమ్ దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రముఖ కళాకారుడు కొమ్ము రమేష్ ఆటపాటలతో జనాన్ని చైతన్యపరిచారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం ఉద్దేశంతో పుస్తక పఠనం శారీరకంగా, మానసికంగా తమను తాము ఉద్ధరించుకోవడంతో సమాజాన్ని చైతన్యం చేయడానికి భీమ్ దీక్షను చేపట్టాలని తెలిపారు. సమాజాన్ని చైతన్యం చేయడానికి భీమ్ దీక్ష మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి బౌద్ధ స్తూపం దగ్గర నిర్వహించే దీక్షలో ప్రతీ ఒక్కరూ సమాజ నిర్మాణం కోసం భాగస్వాములు కావాలని కోరారు. మహనీయుల ఆశయ సాధనలో భాగంగా భీమ్ దీక్షను తీసుకోవాలని తెలిపారు. దేశానికి పూలే, అంబేద్కర్ చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కుల, మతాలకు అతీతంగా సబ్బండ వర్ణాలకు సంక్షేమానికి పాటుబడిన గొప్ప వ్యక్తులు అని కొనియాడారు. నిరుపేదలు, స్త్రీ విద్య కోసం మహాత్మ పూలే ఎంతో కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నూక తొట్టి సాల్మన్ రాజు పోలబోయిన వెంకటేశ్వర్లు జీడి మధు పడిశాల వెంకటేష్ లింగంపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## దాసోజు శ్రావణ్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం పట్ల బీఆర్ఎస్ కు కృతజ్ఞతలు తెలిపిన విశ్వబ్రాహ్మణ సంఘం




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** పాల్వంచ పట్టణ ప్రెస్ క్లబ్ లో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఎం సీతారామ చారి అధ్యక్షతన విలేకర్ల సమావేశం నిర్వహించారు. విశ్వబ్ర ాహ్మణ ముద్దుబిడ్డ దాసోజు శ్రావణ్ కుమార్ కి టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ స్థానాన్ని కల్పించినందుకు పట్టణ, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం తరఫున టిఆర్ఎస్ పార్టీకి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా దాసోజు శ్రవణ్ కుమార్ కి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు విశ్వబ్రాహ్మణులను గుర్తించి అన్ని ప్రాంతాలలో ఎమ్మెల్సీ స్థానాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కాపర్తి వెంకటాచారి, పట్టణ సంఘ ప్రధాన కార్యదర్శి కాపర్ల రామారావు, దేవాలయ అధ్యక్షులు వేణుగోపాల్, సత్యనారాయణ, తిరుపతి, అక్కినపల్లి వెంకటేశ్వర్లు, ప్రభాకర్ చారి, మోత్కూరి రవీందర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## 48వ డివిజన్‌లో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తమ్మల యుగంధర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం నగరంలో బుధవారం స్థానిక 48వ డివిజన్ గణేష్ నగర్ , ఆటోనగర్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయ కులు తమ్మల యుగంధర్ పర్య టించి డివిజన్ లో నెలకొన్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు . డ్రైనేజ్ , కరెంట్ స్తంభాలు , వీధి లైట్స్ అతి త్వరలో మంజూరు చేయిస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు అల్లె సాయికిరణ్ , మొహమ్మద్ అశ్రఫ్ , నాళం సతీష్ , బెల్లంకొండ వాసు , బొజ్జడ్ల సత్య నారాయణ , సింగం అంజయ్య , వార శివ ప్రసాద్ , బుర్ల సారంగ పాణి , గూగులోత్ శ్రీనివాస్ , శాసనాల తరుణ్ , మేట్ల రమేష్ , జి నవీన్ , ఎస్కే మీరా , మన్నే ఉపేందర్ పాల్గొన్నారు .

## సారథి నగర్ రామాలయంలో యువ నాయకుడు తుమ్మల యుగంధర్ చేత బోరుకు శంకుస్థాపన

### -చేయించిన అల్లే సాయికిరణ్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం నగరంలోని 3 టౌన్ ప్రాంతం సారథి నగర్ నందు గల ప్రసిద్ధ దేవాలయం రామా లయంకు వచ్చు భక్తుల సౌక ర్యార్థం కమిటీ వారి కోరిక మేరకు 48వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , నగర కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు అల్లే సాయికిరణ్ , నాళం సతీష్ , మొహమ్మద్ అశ్రఫ్ , బెల్లంకొండ వాసు , దొబ్బల సురేష్ , బాణాల లక్ష్మణ్ , ఎస్.కె రజి , దేవాలయంలో బోర్ మరియు మోటారు వాటికి సంబంధించిన అన్ని పరికరాలు అమర్చుటకు తన సొంత నిధులను వెచ్చించి ఈ యొక్కశుభ కార్యాన్ని యువ నాయకులు తమ్మల యుగంధర్ చేత కొబ్బరికాయ కొట్టించి ప్రారంభోత్సవం చేయించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఈ విధమైన సేవా కార్యక్రమాలు చేస్తున్న సాయికిరణ్ ను అభినందించారు . 48వ డివిజన్ లో ఎవరికి ఏ అవసరం వచ్చినా నేనున్నా అంటూ అందరికీ ఆపన్న హస్తం అందిస్తున్న సాయి కిరణ్ ను పలువురు అభినందించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బోజడ్ల సత్యనారాయణ , సింగం అంజయ్య , కన్నం వైష్ణవి ప్రసన్న , వంగాల వెంకట్ , చేతి కృష్ణ , బొందిలి రాంసింగ్ , సదాశివరావు , పిల్లి బయన్న , కందికొండ వెంకటేశ్వర్లు , విప్పా వేణు , శ్రీనివాస నాయక్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు .

## డా కేర్ హెూమియోపతి' ఉచిత మెడికల్ క్యాంప్




**ఖమ్మం (సూర్య బ్యూరో):** స్థానిక చర్చ్ కాంపౌండ్ సెంటర్ గాంధి పార్క్ గ్రంథాలయ ఆవరణలో బుధవారం నాడు 'డా కేర్ హెూమి యోపతి' ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు . ఈ క్యాంపులో సుమారు వంద మందికి పైగా పార్క్ , గ్రంథాలయం విజి టర్స్ కి, చుట్టుపక్కల వ్యాపారస్తులకు ఫ్రీగా బిపి , షుగర్ మొదలగు పరీక్షలు చేసి ఉచితంగా హెూమియోపతి మందులు పంపిణీ చేశారు . అనంతరం డాక్టర్ షేక్ అష్రఫ్ఉద్దీన్ మాట్లాడుతూ డా కేర్ సంస్థ సిఎండి డా ఏఎం రెడ్డి సహకారంతో పట్టణ వ్యాప్తంగా ఉచితంగా క్యాంప్ లు నిర్వహిస్తూ వైద్యం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు . మా హెూమియోపతి మందుల ద్వారా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు చక్కటి పరిష్కారం లభిస్తుందన్నారు . ఈ క్యాంప్ ఏర్పాటు లో సహకరించిన గ్రంథాలయ సిబ్బందికి డా కేర్ తరుపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు . వారితో పాటు క్యాంపు లో ఖమ్మం బ్రాంచ్ పిఆర్ఓ సిహెచ్ వెంకటేశ్వర్లు , ఫార్మాసిస్ట్ ఆశ కుమారి , సుజాత పాల్గొన్నారు .